ప్రజాశక్తి

బుధవారం 17 డిసెంబర్ 2025 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



బాధితులతో మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వై.ఎస్.జగన్మోహనరెడ్డి

జోజినగర్ బాధితులకు అండగా ఉంటాం

వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : విజయవాడ భవానీపురం జోజినగర్ స్థల బాధితులకు అండగా ఉంటామని వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహనరెడ్డి చెప్పారు. శ్రీలక్ష్మీ రామ కో ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ పేరుతో స్థలాన్ని చేజిక్కించుకునేందుకు టిడిపి నేతలు 42 ఇళ్లను ఆగమేఘాల మీదు కూల్చివేశారని విమర్శించారు. విజయవాడ భవానీపురంలో వైఎస్ జగన్ మంగళవారం పర్యటించారు. స్థానిక జోజినగర్ కరెంట్ ఆఫీస్ రోడ్డులోని 42 ప్లాట్ల స్థల యజమానులు, ఇటీవల ఇళ్లు కూల్చివేత బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈసందర్భంగా బాధిత కుటుంబాల వారు తమ గోడును జగన్‌కు చెప్పుకున్నారు. తమకు జరిగిన అన్యాయాన్ని వివరించడంతోపాటు కూల్చివేతలకు సంబంధించిన ఫొటోలను ఆయనకు చూపించారు. "25 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నాం. మావన్నీ పట్టా భూములే, చట్టపరంగా అనుమతులున్నాయి" అని వివరించారు. నగరపాలక సంస్థకు ఇంటి, నీటి పన్నులు కడుతున్నామని, కరెంట్ బిల్లులు చెల్లిస్తున్నామని చెప్పారు. తమ ఇళ్లను అన్యాయంగా కూల్చేశారని కన్నీటి పర్యంతమయ్యాయి. ఎవరూ అధైర్య పడొద్దని, అండగా ఉంటామని, అన్నివిధాలా అవసరమైన సాయం అందిస్తామని బాధితులకు జగన్ భరోసా ఇచ్చారు. పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.



విస్సన్నపేటలో సంస్థ కార్యాలయం

'లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్'పై కేసు నమోదు

- ఖాతాదారుల నుండి రూ.32 కోట్లు వసూలు
- ఎట్టకేలకు స్పందించిన పోలీసులు

ప్రజాశక్తి - తిరువూరు : లక్ష రూపాయలు చెల్లిస్తే నెలకు పదివేల రూపాయల చొప్పున 12 నెలలపాటు మొత్తం రూ.1.20 లక్షలు ఇస్తామని మాయమాటలు చెప్పి ప్రజల నుండి రూ.32 కోట్ల వరకు వసూలు చేసిన లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ అడ్వైజర్ సర్వీసెస్ (ఎల్‌బిఎఫ్) సంస్థ నిర్వాహకులపై ఎట్టకేలకు కేసు నమోదైంది. ప్రజల అవసరాలను ఆసరా చేసుకుని వారికి ఆశచూపుతూ ఈ సంస్థ ఆవిర్భవించింది. ఖాతాదారుల ఆర్థిక ఎదుగుదల కోసమంటూ మూడు ప్లాన్లు తీసుకొచ్చింది. (మిగతా 2లో)

నైతిక విలువలు కలిగిన నేత వాజ్‌పేయి

విగ్రహావిష్కరణలో మంత్రి లోకేష్

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : జీవితాన్ని దేశానికి అంకితం చేసిన వ్యక్తి అటల్ బిహారీ వాజ్‌పేయి అని రాష్ట్ర మానవ వనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కృష్ణాజిల్లా మచిలీపట్నంలో మంగళవారం ఎన్‌డిఎ ఆధ్వర్యాన నిర్వహించిన అటల్ సందేశ్–మోదీ సుపరిపాలన బస్సు యాత్రలో మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా న్యూ హౌసింగ్ బోర్డ్ సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రులు కొల్లు రవీంద్ర, సత్య కుమార్ యాదవ్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షులు తాతినేని శ్రీరామ్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ వాజ్‌పేయి సమాజానికి ఎంతో సేవ చేశారని, రాజకీయాల్లో నైతిక విలువలు పాటించారని అన్నారు. ఈకార్యక్రమంలో శాసనమండలిలో బిజెపి పక్ష నేత సోము వీర్రాజు, పెడన, పామర్రు, గుడివాడ, అవనిగడ్డ, పెనమలూరు, విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, వెనిగండ్ల రాము, మండలి బుద్ధ ప్రసాద్, బోడె ప్రసాద్, సుజనా చౌదరి, 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంకా దినకర్, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ(డీసీఎంఎస్) చైర్మన్ బండి రామకృష్ణ పాల్గొన్నారు.



వాజ్‌పేయి విగ్రహావిష్కరణలో మంత్రులు లోకేష్, కొల్లు రవీంద్ర, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎంఎల్‌ఎలు సుజనా, మండలి తదితరులు

7, 8 తేదీల్లో మహిళా ఫెస్ట్

విజయవాడ : జనవరి 7, 8 తేదీల్లో విజయవాడ మొగల్రాజపురంలోని సిద్ధార్థ కళాశాలలో 6వ మహిళా ఫెస్ట్ నిర్వహించనున్నట్లు తరుణి తరంగాలు అధ్యక్ష కార్యదర్శులు రావి శారద, డి.రమాదేవి తెలిపారు. మహిళా ఫెస్ట్ మహిళలు, యువత, విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించేందుకు వేదికగా నిలుస్తోందన్నారు. నగరంలోని బాలోత్సవ్ భవన్లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రెండు రోజులపాటు విద్యార్థులకు, మహిళలకు ఆటలు, పాటల పోటీలు, వ్యాసరచనలు, మనసులోని మాట తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. విజేతలకు 8న బహుమతీ ప్రదానం ఉంటుందన్నారు. ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కూడా అందజేస్తామన్నారు. మహిళా ఫెస్ట్‌లో విద్యార్థులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం (మిగతా 2లో)



బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

ఆక్వా కల్చర్ రిజిస్ట్రేషన్‌కు చర్యలు

- మంత్రి అచ్చెన్నాయుడు
- 'అప్పడా' పాలక మండలి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - కంకిపాడు : సర్వే నంబరు ఆధారంగా ఆక్వా కల్చర్ రిజిస్ట్రేషన్లకు చర్యలు తీసుకున్నామని రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఆక్వా రంగానికి రూ.1200 కోట్ల మేర విద్యుత్ రాయితీ ఇస్తున్నామని చెప్పారు. కృష్ణాజిల్లా పెనమలూరులోని రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ వారి కార్యాలయం ప్రాంగణంలో జరిగిన రాష్ట్ర ఆక్వా కల్చర్ అభివృద్ధి అధికార సంస్థ (అప్సడా) పాలకవర్గ మండలి ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని (మిగతా 2లో)

'లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్'పై కేసు నమోదు

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుందని చెప్పడంతో ప్రజలు లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ సంస్థలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చారు. ఎన్‌టిఆర్ జిల్లా విస్సన్నపేటను కేంద్రంగా చేసుకొని ఆంధ్ర, తెలంగాణతోపాటు సరిహద్దు ఒరిస్సా, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా ఈ సంస్థ పెద్దఎత్తున ప్రజల నుండి పెట్టుబడులు సేకరించింది. లక్ష రూపాయలు ఇచ్చినవారికి నెలకు రూ.10 వేల చొప్పున కొంతమందికి ఇచ్చుకుంటూ వచ్చి ప్రజలను నమ్మించింది. ఇది నిజమేనని నమ్మిన ప్రజల నుండి రూ.32 కోట్ల వరకూ వసూలు చేసింది. సంస్థను ఏర్పాటు చేసిన వ్యక్తి ఆత్మహత్య చేసుకోవటంతో భార్య ఆ సంస్థ బాధ్యతలను తీసుకుంది. ఈ ఏడాది దసరా పండుగ సమయంలో సంస్థ కార్యాలయంలోని రికార్డులు, వ్యాపార లావాదేవీలు వివరాలు, కంప్యూటర్లను సైతం తీసుకుని ఎవరికీ తెలియకుండా నిర్వాహకులు పరారయ్యారు. దీంతో సంస్థ తరపున పనిచేసిన సిబ్బంది కూడా అయోమయానికి గురయ్యారు. విషయం ఆలస్యంగా తెలుసుకున్న ఖాతాదారులు తాము మోసపోయామంటూ పోలీసులను ఆశ్రయించారు. అయినా పోలీసులు స్పందించడంలేదు. అయితే ప్రజల నుండి తీవ్రస్థాయిలో వత్తిడి రావడంతో విస్సన్నపేట పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆక్వా కల్చర్ రిజిస్ట్రేషన్‌కు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించారు. అప్సడా పాలకమండలి డైరెక్టర్లుగా దేశం శెట్టి వెంకట లక్ష్మీనారాయణ, లంకె నారాయణ ప్రసాద్, గుత్తికొండ శ్రీ రాజబాబు,మహమ్మద్ నూరుద్దీన్, విత్తనాల నాగ శ్రీనివాస్, రాచమల్ల మీరయ్య, వంకా కొండ బాబు, వేగేశ్న సాయి మనోహర రాజు, వేగేశ్న సత్యనారాయణ రాజుల చేత రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ రామ్ శంకర్ నాయక్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఎక్కడబడితే అక్కడ ఆక్వా చెరువులు తవ్వుతున్నారని, అక్కడ కాలుష్యం ఉందో లేదో తెలియని పరిస్థితి ఉందని అన్నారు. నిర్ణీత కాల వ్యవధి పెట్టుకొని చేపల చెరువులుగాని రొయ్యల చెరువులు గాని ఏర్పాటు చేసుకొని రికార్డు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆక్వాకల్చర్ అభివద్ధి అధికార సంస్థ (అప్సడా) కో చైర్మన్ ఆనం వెంకట రమణారెడ్డి, ఎపిఎస్ ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఏపీఐఐసి చైర్మన్ రామరాజు, రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ రామ్ శంకర్ నాయక్, ఆప్కాబ్ చైర్మన్ నవీన్, పెనమలూరు, కాకినాడ ఎంఎల్ఎలు బోడే ప్రసాద్, కొండబాబు, అదనపు డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లా మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

NAME CHANGE

I SHAIK ANWAR BASHA (old name) S/o Shaik Abdul Rahiman R/o D.No:16-45, SF-3, AR Residency, Kanuru, vijayawada. My Old Name is SHAIK ANWAR BASHA I have changed my name as SHAIK ANWAR PASHA Here after my name known as SHAIK ANWAR PASHA (new name) S/o. Shaik Abdul Rahiman.

CHANGE OF SURNAME

I Battula Varadaiah Alias Battula Varadaiah, S/o Vijaya Kumar, Aged 42 Years R/o D.No: 34-42, Chaitanya Nagar, Kondapalli Muncipality, Ibrahipatnam Mandal, NTR dist.

I am Known And Called as both BATTULA VARADAIAH in the society, I have by declare and state that both BATTULA VARADAIAH Alias BATTULA VARADAIAH Names do belongs to me, conveying me, representing me and both are one and the same person only. my self only.

మహారాజశ్రీ నందిగామ అడిషనల్ జానియల్ సివిల్ జడ్జి వారి కోర్టు లో
O.S.No.43/2025

Between:
మారం భాస్కరరావు అండ్ అదర్స్ ... వాదులు
మరియు
బొల్లినేని కృష్ణ కుమారి 8 అదర్స్ ... ప్రతివాదులు
To 8వ ప్రతివాది
బిక్కి లక్ష్మి W/o రామకృష్ణ C/o నెల్లూరి వెంకటరావు, R/o లింగాల పాడు గ్రామం, నందిగామ మండలం, ఎన్.టి.ఆర్. జిల్లా.

మీ పై వాదులు పై నంబరు దావాను దాఖలు చేసి యున్నారు. ఆ దావాలో మీ హాజరు నిమిత్తమై వాయిదా 08-01-2026 అయి వున్నది. వాయిదా తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం గం.10-30 ని.లకు మీరు స్వయంగాగాని, మీ తరపున అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పగల్గే న్యాయవాది ద్వారా కాని హాజరై చెప్పుకోవలెయును. లేని యెడల మీ పరోక్షమున దావా తీర్మానం చేయు బడనని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారర్)
వాయిదా **08-01-2026**
నందిగామ
నలజాల మల్లికార్జునరావు,
పంచుమర్తి సుజాత,
వాది తరపు న్యాయవాదులు
సెల్. 9912449372

7, 8 తేదీల్లో మహిళా ఫెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో తరుణీ తరంగాలు ఉపాధ్యక్షులు విద్యా కన్నా, కె.స్వరూప రాణి, సత్యవతి, కె.శ్రీదేవి, శ్రీలక్ష్మీ భారత మహిళా మండలి నుండి రాజేశ్వరి, శ్రీ గంగ, సరోజ, పూర్ణిమ, ఎమ్‌డి.షాహిన్, జి.ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
O.S.785/2015

Between:
Sri Bandi Mahesh ...Plaintiff
And
M/s. Gruhajyothi Buildings & Estates Pvt. Ltd., & 4 others ...Defendants

SUIT SUMMONS

To,
D-4: Sri Janga Ram Bhupal Reddy, S/o. Pakir Reddy, Hindu, aged about 50 years, R/at D.No.24-28/13-8-21B, 2 nd lane, Punnayya Colony, Satyanarayanapuram, Vijayawada Town, Krishna District.

That you are hereby summoned, that the above named plaintiff filed the above numbered suit against the defendants for specific performance of contract and for other reliefs and the said matter is stands posted to **09-01-2026** for your appearance. Hence you are here by informed through this publication to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **09-01-2026** at **10:30 A.M** in the above-mentioned Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
B.V. SATYANARAYANA,
Advocate, Visakhapatnam,
Cell: 9866045759.

నోటీసు
U/O.38. Rule 5 of CPC
మహారాజశ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No:664/2023
O.S. No:97/2023

గొర్ల కోటేశ్వరరావు ... పిటీషనరు/వాది
Vs
కంచర్ల ప్రవీణ్ ... రెస్పాండెంట్/ప్రతివాది
To
కంచర్ల ప్రవీణ్, **S/o.** వెంకటేశ్వరరావు, **R/o. Door No.** 74-6/7, నేతాజి రోడ్, అయ్యప్ప నగర్, విజయవాడ టౌన్, కృష్ణాజిల్లా.

పై నెంబరు పిటీషనరు నీపై పిటీషన్ పరిహారం కోరి పిటీషన్ దాఖలు చేసి ఉన్నాడు. కావున నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యడల పై కోర్టు వారి ఎదుట **తేది. 26-12-2025 ఉదయం గం॥10.30 ని॥లకు** హాజరై తెలుపుకొనవలెను. లేని యడల నీకు పరోక్షంగా తీర్మానం చేయబడును.

వాయిదా తేది : 26-12-2025
ఇట్లు:
వడ్డమాని శ్రీనివాసశాస్త్రి, B.L.,
దరిశి అడ్వకేట్, దరిశి, ప్రకాశం జిల్లా.
తేది : 13-12-2025 సెల్: 9440109385

నోటీసు
మహారాజశ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No:97/2023

గొర్ల కోటేశ్వరరావు ... వాది
Vs
కంచర్ల ప్రవీణ్ ... ప్రతివాది
To
కంచర్ల ప్రవీణ్, **S/o.** వెంకటేశ్వరరావు, **R/o. Door No.** 74-6/7, నేతాజి రోడ్, అయ్యప్ప నగర్, విజయవాడ టౌన్, కృష్ణాజిల్లా.

పై నెంబరు వాది నీపై దావా పరిహారం కోరి దావా దాఖలు చేసి ఉన్నాడు. కావున నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యడల పై కోర్టు వారి ఎదుట **తేది. 26-12-2025 ఉదయం గం॥10.30 ని॥లకు** హాజరై తెలుపుకొనవలెను. లేని యడల నీకు పరోక్షంగా తీర్మానం చేయబడును.

వాయిదా తేది : 26-12-2025
ఇట్లు:
వడ్డమాని శ్రీనివాసశాస్త్రి, B.L.,
దరిశి అడ్వకేట్, దరిశి, ప్రకాశం జిల్లా.
తేది : 13-12-2025 సెల్: 9440109385

గౌరవనీయులైన 15వ అదనపు జిల్లా జడ్జి - నూజివీడు వారి కోర్టులో
ఇ.పి.నెం.5/2025 ఇన్
ఓ.యస్.నెం.29/2023

బిట్వీన్ :
గుంజి హనుమంతరావు ...డి.హెచ్.ఆర్
మరియు
తటవర్తి లక్ష్మి కుమారి ...జె.డి.ఆర్స్
టు:
జె.డి.ఆర్ : తటవర్తి లక్ష్మి కుమారి, భర్త వెంకటేశ్వరరావు, వయస్సు 50 సం॥లు, నివాసం : రెడ్డిగూడెం గ్రామం, రెడ్డిగూడెం మండలం, ఎన్.టి.ఆర్.జిల్లా.

పై నెంబరు ఇ.పిలో జె.డి.ఆర్ అయిన మీరు పైన పేర్కొనిన శ్రీకోర్టు వారి ఎదుట హాజరు అగుటకు గానూ వాయిదా ది.08-01-2026వ తేదీన వున్నది. సదరు తేదీన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గానీ, మీ న్యాయవాది గారి ద్వారా గానీ శ్రీకోరు వారి ఎదుట హాజరు అయ్యి మీ ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమునందు తీర్మానించుదురు.

నూజివీడు **ప్రత్తిపాటి రవికిషోర్**
ది.15-12-2025 డి.హెచ్.ఆర్.తరపు న్యాయవాది.

మహారాజశ్రీ నందిగామ అడిషనల్ జానియల్ సివిల్ జడ్జి వారి కోర్టు లో
I.A.No.89/2025 In O.S.No.43/2025

Between
మారం భాస్కరరావు అండ్ అదర్స్ ... పిటిషనర్స్
మరియు
బొల్లినేని కృష్ణ కుమారి 8 అదర్స్ ... రెస్పాండెంట్స్
TO 8వ రెస్పాండెంట్
బిక్కి లక్ష్మి W/o రామకృష్ణ Co నెల్లూరి వెంకటరావు, R/o లింగాల పాడు గ్రామం, నందిగామ మండలం, ఎన్.టి.ఆర్ జిల్లా.

మీ పై పిటిషనర్లు పై నంబరు పిటిషన్ దాఖలు చేసి యున్నారు. ఆ దావాలో మీ హాజరు నిమిత్తమై వాయిదా 08-01-2026 అయి వున్నది. వాయిదా తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం గం.10-30 ని.లకు మీరు స్వయంగాగాని, మీ తరపున అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పగల్గే న్యాయవాది ద్వారా కాని హాజరై చెప్పు కోవలెయును. లేని యెడల మీ పరోక్షమున పిటిషన్ తీర్మానం చేయు బడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా **08-01-2026**
నందిగామ
నలజాల మల్లికార్జునరావు,
పంచుమర్తి సుజాత,
వాది తరపు న్యాయవాదులు
సెల్. 9912449372

మహారాజశ్రీ 12వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో పిఠాపురం, కాకినాడ జిల్లా
ఎ.ఎస్.నెం.5/2024

కర్రి బాబ్జి **...అప్పిలెంట్**
మరియు
షేక్ ఖాదర్ వలి అండ్ అదర్స్ **...రెస్పాండెంట్స్**
4. అల్లంరాజు మణి w/o. సీతారామ రాజు, 65 సం.లు, గృహిణి, కేదారేశ్వరపేట,విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా.
5. అల్లంరాజు కిరణ్ S/o. సీతారామ రాజు, 43 సం.లు, కేదారేశ్వరపేట,విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా.
6. అల్లంరాజు అన్నపూర్ణదేవి D/o. సీతారామ రాజు, 39 సం.లు, గృహిణి, కేదారేశ్వరపేట, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా.
7. అల్లంరాజు సౌజన్య D/o. సీతారామ రాజు, 37 సం.లు, గృహిణి, కేదారేశ్వరపేట,విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా.

పై నెంబర్ అప్పీలు కేసు లో పైన తెలుపబడిన కోర్టు వారు మీకు ఎన్ని పర్యాయాలు నోటీసులు పంపిననూ మీరు బుద్ధి పూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కావున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది.22-12-2025** వ తేదీన పైన తెలుపబడిన శ్రీ కోర్టు లో మీకు వాయిదా అయి వున్నది. కావున తమరు ఆరోజు ఉదయం**10.30 ని.లకు** ప్రత్యక్షంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు ఏ విధమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలియ జేయవలెను. లేనిచో అప్పీలు కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు. ఇది శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం ప్రచురించబడినది.

వాయిదా : 22-12-2025
సయ్యద్ మహబూబ్ అలి
పిఠాపురం అడ్వకేట్, పిఠాపురం
ది.15-12-2025 సెల్.9848512209

మహారాజశ్రీ 12వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో పిఠాపురం, కాకినాడ జిల్లా
ఎ.ఎస్.నెం.64/2024

కీర్తి శ్రీనివాసరావు **...అప్పిలెంట్**
మరియు
షేక్ ఖాదర్ వలి అండ్ అదర్స్ **...రెస్పాండెంట్స్**
4. అల్లంరాజు మణి w/o. సీతారామ రాజు, 65 సం.లు, గృహిణి, కేదారేశ్వర పేట,విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా.
5. అల్లంరాజు కిరణ్ S/o. సీతారామ రాజు, 43 సం.లు, కేదారేశ్వర పేట,విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా.
6. అల్లంరాజు అన్నపూర్ణదేవి D/o. సీతారామ రాజు, 39 సం.లు, గృహిణి, కేదారేశ్వరపేట, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా.
7. అల్లంరాజు సౌజన్య D/o. సీతారామ రాజు, 37 సం.లు, గృహిణి, కేదారేశ్వర పేట,విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా.

పై నెంబర్ అప్పీలు కేసు లో పైన తెలుపబడిన కోర్టు వారు మీకు ఎన్ని పర్యాయాలు నోటీసులు పంపిననూ మీరు బుద్ధి పూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కావున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది.22-12-2025** వ తేదీన పైన తెలుపబడిన శ్రీ కోర్టు లో మీకు వాయిదా అయి వున్నది. కావున తమరు ఆరోజు ఉదయం**10.30 ని.లకు** ప్రత్యక్షంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు ఏ విధమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలియ జేయవలెను. లేనిచో అప్పీలు కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు. ఇది శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం ప్రచురించబడినది.

వాయిదా : 22-12-2025
బంగారు రామకృష్ణ
పిఠాపురం అడ్వకేట్, పిఠాపురం
ది.15-12-2025 సెల్.9553454911

మహారాజశ్రీ 12వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో పిఠాపురం, కాకినాడ జిల్లా
ఐ.ఎ.నెం.189/2025, ఎ.ఎస్.నెం.64/2023

కీర్తి శ్రీనివాసరావు **...పిటీషనర్/అప్పిలెంట్**
మరియు
షేక్ ఖాదర్ వలి అండ్ అదర్స్ **...రెస్పాండెంట్స్**
4. అల్లంరాజు మణి w/o. సీతారామ రాజు, 65 సం.లు, గృహిణి, కేదారేశ్వర పేట,విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా.
5. అల్లంరాజు కిరణ్ S/o. సీతారామ రాజు, 43 సం.లు, కేదారేశ్వర పేట,విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా.
6. అల్లంరాజు అన్నపూర్ణదేవి D/o. సీతారామ రాజు, 39 సం.లు, గృహిణి, కేదారేశ్వర పేట, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా.
7. అల్లంరాజు సౌజన్య D/o. సీతారామ రాజు, 37 సం.లు, గృహిణి, కేదారేశ్వర పేట,విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా.

పై నెంబర్ అప్పీలు కేసు అనగా **ఐ.ఎ.నెం.189/2025, ఎ.ఎస్.నెం.64/2023** లో అప్పీలు దారుడు కీర్తి శ్రీనివాసరావు పైన తెలుపబడిన కోర్టులో షేక్ ఖాదర్‌వలి మరియు 7గురిపై అప్పిలు దావా వేసియున్నారు. ఆ7గురిలో తమరు కూడా ఉండగా ముఖ్యంగా ఈ అప్పీలు దావా దాఖలు చేసిన కాగితములలో అప్పిలెంట్ కీర్తి శ్రీనివాసరావు పేరు రెస్పాండెంట్స్ వరుసలో కూడా ప్రింట్ అయిపోయి నందున సదరు రెస్పాండెంట్స్ వరుసలో ఉన్న కీర్తి శ్రీనివాసరావు పేరును తొలగించమని పిటీషనర్/ అప్పిలెంట్ పిటీషన్ ద్వారా శ్రీకోర్టు వారిని కోరినందున శ్రీ కోర్టువారు సదరు విషయాన్ని ప్రకటన ద్వారా వాయిదా తేది 22-12-2025 నాటికి తెలియజేయ వలసినదిగా ఆదేశించినందున ఈ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది.

వాయిదా : 22-12-2025
బంగారు రామకృష్ణ
పిఠాపురం అడ్వకేట్, పిఠాపురం
ది.15-12-2025 సెల్.9553454911

IN THE COURT OF JUNIOR 3rd CIVIL JUDGE AT VIJAYAWADA
O. S. No. 997/2023

Between :
Naraboyana papa rao s/o N. Rama chnadra rao, Hindu aged 56 year□s, resident of 34-2-16, kasthuri bai peta, Vijayawada .... Plaintiff
To :
1. Vardham vijayalakshmi w/o late V. Durga rao, Hindu aged 56 years, door no 32-11-13/1B RCM Chruch Road, Moghalrajpuram Vijayawada.
2. Vardham Nagendra s/o late V. Durga rao Hindu aged 45 year□s, door no 32-11-13/1B RCM Chruch Road, Moghalrajpuram Vijayawada.
3. Vardham Krishna veni D/o late V. Durga rao Hindu aged 43 year□s, door no 32-11-13/1B RCM Chruch Road, Moghalrajpuram Vijayawada.
4. Vardham Bhavani D/o late V. Durga rao Hindu aged 41 year□s, door no 32-11-13/1B RCM Chruch Road, Moghalrajpuram Vijayawada. .... Defendants

పై నెంబరు కేసులో మీకు శ్రీ కోర్టు వారు అనేక పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేస్తూ వుండటంతో శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల మేరకు పై నెంబరు కేసు పై చూపిన కోర్టు నందు ది 05-01-2026 వ తేదీన వాయిదా అయివున్నది. కావున ఆ రోజున మీరు స్వయంగా గాని లేదా మీ న్యాయవాది గారి ద్వారా గాని పై తెలిపిన కోర్టు నందు ఉదయం 10:30 కు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేదీ: **05-01-2026**
B.Sambasiva rao,
D.Naga Lakshmi,
V. Naveen
Advocates
27-20-33, Museum Road, Vijayawada

IN THE COURT OF JUNIOR 3rd CIVIL JUDGE AT VIJAYAWADA
IA NO. 414/2023
O. S. No. 997/2023

Between:
Naraboyana papa rao s/o N. Rama chnadra rao, Hindu aged 56 year□s, resident of 34-2-16, kasthuri bai peta, Vijayawada
.... Plaintiff
To
1. Vardham vijayalakshmi w/o late V. Durga rao, Hindu aged 56 year□s, door no 32-11-13/1B RCM Chruch Road, Moghalrajpuram, Vijayawada.
2. Vardham Nagendra s/o late V. Durga rao Hindu aged 45 year□s, door no 32-11-13/1B RCM Chruch Road, Moghalrajpuram, Vijayawada.
3. Vardham Krishna veni D/o late V. Durga rao Hindu aged 43 year□s, door no 32-11-13/1B RCM Chruch Road, Moghalrajpuram, Vijayawada.
4. Vardham Bhavani D/o late V. Durga rao Hindu aged 41 year□s, door no 32-11-13/1B RCM Chruch Road, Moghalrajpuram Vijayawada .. Defendants

పై నెంబరు కేసులో మీకు శ్రీ కోర్టు వారు అనేక పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేస్తూ వుండటంతో శ్రీ కోర్టు వారు ఉత్తర్వుల మేరకు పై నెంబరు కేసు పై చూపిన కోర్టు నందు ది 05-01-2026 వ తేదీన వాయిదా అయివున్నది. కావున ఆ రోజున మీరు స్వయంగా గాని లేదా మీ న్యాయవాది గారి ద్వారా గాని పై తెలిపిన కోర్టు నందు ఉదయం 10:30 కు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేదీ : **05-01-2026**
B.Sambasiva rao,
D.Naga Lakshmi,
V. Naveen
Advocates
27-20-33, Museum Road, Vijayawada



కబడ్డీ జాతీయ పోటీలను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో జనవరి 19వ తేది నుండి అండర్ - 14 జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు, ఈ పోటిలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మంగళవారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో జనవరి 19వ తేదీ నుండి ఐదు రోజులపాటు జరిగే పోటీల నిర్వహణపై అధికారులతో ఎమ్మెల్యే రాము సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న స్కూల్ గేమ్స్ ఆంధ్రప్రదేశ్ కార్యదర్శి భానుమూర్తి రాజుతో కలసి ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ పోటీల విజయవంతానికి ప్రభుత్వ పరంగానే కాకుండా, గుడివాడలో తాము అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. వివిధ రాష్ట్రాల.నుండి వచ్చే క్రీడాకారులకు సౌకర్యాలతో పాటుగా నాణ్యమైన ఆహారం అందించేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.మనోహర్, గుడివాడ తాసిల్దార్ కిరణ్, ఎండిఓ విష్ణు ప్రసాద్, స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్, టిడిపి నాయకులు నిమ్మగడ్డ సత్య సాయి, శీను, వేసిపోగు ఇమ్మానియేల్, సయ్యద్ జబీన్, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాలోనే అత్యధికంగా ధాన్యం సేకరణ : జెసి



ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఖరీఫ్ 2025-26 సీజన్‌లో కృష్ణా జిల్లాలో 49,132 మంది రైతుల వద్ద నుండి రూ.899 కోట్ల విలువ గల 3,83,127 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరిగిందని జిల్లా సంయుక్త కలక్టర్ ఎం.నవీన్ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తముగా నేటికీ 25.04 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యము సేకరించగా అందులో అత్యధిక భాగము అనగా 3,83,127 మెట్రిక్ టన్నుల ధాన్యం కష్ణా జిల్లాలోనే సేకరించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు రూ.864.72 కోట్ల రూపాయలను 47,182 మంది రైతులకు చెల్లించడం జరిగినది. మిగిలిన 34.28 కోట్ల రూపాయలను తదుపరి బ్యాంకు బ్యాచ్ ప్రాసెస్ నందు జమచేయడం జరుగుతుందన్నారు.రైతులకు వారి ధాన్యము విక్రయించడములో ఎటువంటి ఇబ్బందులు ఉన్న, జిల్లా కార్యాలయము నందు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్: 8247693551 ను సంప్రదించి, ప్రభుత్వము నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాల మేరకు 24 గంటల లోపు నాణ్యతకు తగ్గ మద్దతు ధర పొందాలన్నారు. అలాగే జిల్లాలో 287 ధాన్యము సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగినది. కనుక రైతులు ఈ సౌకర్యమును సద్వినియోగం చేసుకోవాలన్నారు. దళారులను ఆశ్రయించి మద్దతు ధర కన్నా తక్కువ ధరకు మీ ధాన్యమును విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వము ఏర్పాటు చేసిన ధాన్యము సేకరణ కేంద్రాల ద్వారా మీ ధాన్యమును అమ్ముకోవాల్సిందిగా తెలిపారు.జిల్లా కలెక్టర్ రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయుటకు జిల్లా, డివిజన్, మండల మరియు గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి వారితో నిరంతరం సమీక్షలు నిర్వహించడంతో పాటుగా క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యటించి ధాన్యం సేకరణ లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకొనుటకు సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు మరియు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఖరీఫ్ సీజనులో కనీస మద్దతు ధర ప్రతి క్వింటాల్ ధాన్యముకు సాధారణ రకం రూ.2,369/- చొప్పున మరియు గ్రేడ్-ఏ రకానికి రూ.2,389/-చొప్పున ప్రతి రైతునకు పూర్తి పారదర్శకంగా నేరుగా వారి బ్యాంకు అక్కౌంట్ కు ఆధార్ నెంబరు ఆధారముతో జమ చేయడం జరుగుతుందన్నారు.వాతావరణము అనుకూలముగా ఉన్నందున జిల్లాలోని రైతులందరూ పరిపక్వం లేని ధాన్యమును ఎట్టి పరిస్థితులలో కోతలు కోయరాదని మరియు పరిపక్వము చెందిన ధాన్యమును పూర్తిగా ప్రభుత్వము వారు నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఆరబెట్టుకుని శుద్ధి చేసుకుని రైతు సేవా కేంద్రము ద్వారా విక్రయించి కేంద్ర ప్రభుత్వము వారు నిర్దేశించిన కనీస మద్దతు ధర పొందాలని కోరారు.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-పామర్రు: పామర్రు మండల పరిధిలోని రిమ్మనపూడి గ్రామంలో బొర్ర తాతా రావమ్మా కి 37,205 రూ చెక్కును.తుమ్మల శ్రీలక్ష్మికి లక్ష రూపాయల చెక్కును, గుండె దివ్యయిఅ 40 వేల రూ చెక్కును పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా తన చేతుల మీదుగా లబ్ధిదారుల గహములకు వెళ్ళి వారి కుటుంబ సభ్యులకు మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో రాజా, మరీదు దుర్గా,జువ్వనపూడి భాస్కరరావు, జుజ్జువరపు జయరాజ్,జువ్వానపూడి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని కొండిపర్రు గ్రామంలో ముగ్గురికి చెక్కులను అందించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నుకారపు ఆంజనేయులు, పసుపులేటి బుజ్జి, సువర్ణ రాజు, మావుళు ళ తదితరులు పాల్గొన్నారు.

దైనందిన జీవితంలో రసాయన శాస్త్రం కీలకం

ప్రజాశక్తి-ఉయ్యూరు: మానవ దైనందిన జీవితంలో రసాయనశాస్త్రం కీలక పాత్ర పోషిస్తుందని కృష్ణా విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ ఎం.వి.బసవేశ్వరరావు అన్నారు. ఏజీఅంట్ఎస్ఎస్ కళాశాల స్వరోత్సవాల సందర్భంగా మంగళవారం కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కెమ్ ఛాలెంజెస్-2కె 25 రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉదయం నుండి రాత్రివరకు ప్రతి కార్యకలాపాలను రసాయన శాస్త్రం ప్రభావితం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి ఎం.సుబ్బారావు, కళాశాల కన్వీనర్ తాతినేని శ్రీహరిరావు, ఎస్ఏజీటీఈ ఎల్. కృష్ణమోహన్, ప్రిన్సిపాల్ శివనాథ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళంలోనే ఇళ్ల స్థలాలు కేటాయించాలి

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామ పంచాయతీ పరిధిలోని ఇళ్ల స్థలాల సమస్యపై స్థానిక నేతలు స్పందించారు. గత ప్రభుత్వం గోగినేనిపాలెం శివారులో కేటాయించిన లే-అవుట్‌ను రద్దు చేసి, శ్రీకాకుళం గ్రామ పరిధిలోనే స్థలాలు కేటాయించాలని కోరుతూ అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో శ్రీకాకుళం గ్రామానికి చెందిన సుమారు 229 మంది పేదలకు 1.5 సెంట్ల చొప్పున గ్రామానికి 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న గోగినేనిపాలెం ప్రాంతంలో ఇళ్ల స్థలాలు కేటాయించారు. అయితే, ఆ ప్రాంతం గ్రామానికి చాలా దూరంగా ఉండటంతో పాఠశాలలు, వైద్య సదుపాయాలు, త్రాగునీరు వంటి మౌలిక వసతులు అందుబాటులో లేవని, రోజువారీ పనులకు వెళ్లడం కూడా కష్టమని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ నాయకులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్, గ్రామ టీడీపీ అధ్యక్షులు దాసం రామకృష్ణ, జనసేన పార్టీ నాయకులు కొండవీటి నాని తదితరులు ఎమ్మెల్యేను కలిశారు.

తహశీల్దార్ కార్యాలయంలో తనిఖీలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు మండల తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా పరిశీలించి అనంతరం కార్యాలయంలో పలు రికార్డులు పరిశీలించారు. వీడియో కాన్ఫరెన్స్ రూమ్, రికార్డ్ రూమ్ సిబ్బంది పని చేయు రూమ్స్ ను పరిశీలించి తగు ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు వచ్చిన అర్జీలు పరిష్కరించు తీరు, పట్టాదారు పాస్ పుస్తకాల అర్జీలు పరిష్కారమును తనిఖీలు నిర్వహించి సంతప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి లోకరాజు కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.

యోగా పోటీలకు శ్రీ విశ్వశాంతి విద్యార్థులు

ప్రజాశక్తి-ఉయ్యూరు: జాతీయ యోగా పోటీలకు ఉయ్యూరు శ్రీవిశ్వశాంతి విద్యార్థులు ఎంపికయ్యారు. ఎపి స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో అనంతపురంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో అండర్-14 విభాగంలో పి. లక్ష్మివెంకట నాగభూషణం బంగారు, బి.కార్తికేయ కుమార్ కాంస్యపతకాలు సాధించి ఈనెల 26న మహారాష్ట్ర సంఘమనర్ లో జరిగే జాతీయ స్థా యి యోగా పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా మంగళవారం స్కూల్ ఆవరణ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ మాదల సూర్యశేఖర్, జిల్లా సో పార్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీకష్ణ, కోశాధికారి పి.శ్రీనివాసరావు, యోగా గురువు శ్రీ నివాసరావు విజేతలను అభినందించారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఈనెల 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రేమ్చంద్ వైద్య, ఆరోగ్య సిబ్బందికి సూచించారు. కా టూరు పీహెచ్సీని మంగళవారం సందర్శించి ఇమ్యునైజేషన్కు సంబంధించి రికార్డులు తనిఖీచేసి స్టాకు వివరాలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆదివారం జరిగే పల్స్పోలియో కార్యక్రమాన్ని పీహెచ్సీ పరిధిలో విజయవంతంగా నిర్వహించాల న్నారు. పీహెచ్సీ వైద్య అధికారి ఎస్.శివరామకృష్ణ పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు.

విద్యార్థులకు టెస్ట్ పేపర్లు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు విశ్రాంతి ఉపాధ్యాయులు చీకటి రాజగోపాల్ రావు ఎస్ఎస్సి మోడల్ టెస్ట్ పేపర్స్ ఉచితంగా బహుకరించారు. మంగళవారం పాఠశాల వద్ద జరిగిన కార్యక్రమంలో విద్యార్థులందరికీ రాజగోపాల్ రావు టెస్ట్ పేపర్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. మల్లేశ్వరరావు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. కనకారావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్న్‌షిప్‌ను రద్దు చేయాలి



విజయవాడ : జాతీయ విద్యా విధానం-2020 అమలుతో రాష్ట్రంలో ఉన్నత విద్య తీవ్ర గందరగోళంలో పడిందని పిడిఎస్‌ఒ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సురేష్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాలుగేళ్ల డిగ్రీ, మల్టీ ఎంట్రీ- మల్టీ ఎగ్జిట్, ఇంటర్న్‌షిప్ వంటి నిర్ణయాలు విద్యాభ్యాసాన్ని బలోపేతం చేయకపోగా, విద్యార్థులపై అదనపు ఆర్థిక, పని భారాన్ని మోపుతున్నాయని తెలిపారు. ఈ క్రమంలో ఇటీవల ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పారామెడికల్ విద్యార్థులు ఒక సంవత్సరం పాటు ఇంటర్న్‌షిప్ పూర్తి చేయాలంటూ ఆకస్మికంగా ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఇప్పటికే కోర్సు పూర్తి చేసి పీజీ ప్రవేశ పరీక్షలు, ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న విద్యార్థులపై ఈ నిర్ణయం తీవ్ర ప్రభావం చూపిస్తోందన్నారు. అస్తవ్యస్త నిర్ణయాల వల్ల విద్యార్థులు పీజీ ప్రవేశ పరీక్షకు అర్హత కోల్పోతున్నారని, ఉద్యోగ అవకాశాలను చేజార్చుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వెయ్యి మందికి పైగా పారామెడికల్ విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడింది. ఈ పరిస్థితికి ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

కోటి లింగం జీవితం ఆదర్శం



విజయవాడ : ప్రజా సేవలో కోటి లింగం జీవితం ఆదర్శమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, సిపిఎం తూర్పు నగర కార్యదర్శి పుప్పాల కృష్ణ తెలిపారు. సిపిఎం తూర్పు నగర కమిటీ ఆధ్వర్యంలో రామలింగేశ్వర నగర్‌లో సిపిఎం నగర నాయకులు, మాజీ కార్పొరేటర్ శీలం కోటిలింగం 34వ వర్ధంతిని కోటిలింగం స్మారక గ్రంథాలయం వద్ద మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దోనేపూడి కాశీనాథ్, పుప్పాల కృష్ణ మాట్లాడుతూ కోటిలింగం రెండుసార్లు సిపిఎం కార్పొరేటర్‌గా నిస్వార్థంగా సేవలందించారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ఈ ప్రాంతంలో ఎంతోమంది కమ్యూనిస్టులు ఉద్యమం వైపు కదిలారన్నారు. ఆయన తమ కుటుంబాన్ని కూడా ఆదర్శంగా తయారు చేశారన్నారు. సమాజం పట్ల ప్రేమ, సహాయం చేసే గుణం వారసత్వంగా తమ పిల్లలకు ఇచ్చారన్నారు.కమ్యూనిస్టు పార్టీలో చివరి వరకు పని చేశారని తెలిపారు. తొలుత కోటిలింగం చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు వి.గురుమూర్తి, రవీంద్ర, నాయకులు జీకే ప్రసాద్, గణేష్, సాయి, నాగబాబు, ఆశ, పద్మిని పాల్గొన్నారు.

సిద్ధార్థలో నాగళ్ళ స్మారక ఉపకార వేతనాలు



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : పి.బి. సిద్ధార్థ కళాశాల తెలుగు శాఖాధిపతిగా, ప్రాచార్యులుగా, సిద్ధార్థ కళాపీఠం ప్రధాన కార్యదర్శిగా నాగళ్ళ గురుప్రసాదరావు తెలుగు భాషా సాహిత్యాలకు ఎనలేని సేవలందించారని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి.మునిరత్నం నాయుడు అన్నారు. మంగళవారం విజయవాడ పి.బి. సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వెబినార్ హాలులో నాగళ్ళ గురుప్రసాదరావు 2022లో కోటీ 33 లక్షలతో ఏర్పాటు చేసిన ఉపకార వేతన నిధి నుంచి డాక్టర్ ప్రేమ్ సాగర్ రెడ్డి ఫౌండేషన్ 60 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి పదిహేను వేల రూపాయలు చొప్పున ఉపకార వేతనాల పంపిణీ చేశారు. ప్రేమ్ ఎరా మెడికల్ టెక్నాలజీస్ ఉపాధ్యక్షులు పల్లూరి వెంకట సురేశ్, సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, సహాయ కార్యదర్శి నిమ్మగడ్డ లలితప్రసాద్, ప్రిన్సిపల్స్ డాక్టర్ మేకా రమేశ్, సిహెచ్ వెంకటేశ్వర్లు విద్యార్థులకు ఉపకార వేతనాలు అందచేశారు. ఈ సందర్భంగా నాగళ్ళ గురుప్రసాదరావు జీవితం, సాహిత్యంపై తెలుగు శాఖాధిపతి డాక్టర్ సశ్రీ రాసిన నాగళ్ళ స్మారక సంచికను వారు విడుదల చేశారు.

డివిఆర్ కాలనీలో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 16 అదనపు జిల్లా న్యాయమూర్తి పి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నందిగామ పట్టణం డివిఆర్ కాలనీలో మంగళవారం మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్యానెల్ న్యాయవాది షేక్.అజాద్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్, పలు యాక్టులపై అవగాహన కల్పించారు.

సిసిఎల్ వినియోగంపై పరిమితులు ఎత్తివేతపై హర్షం

- ఎపి ఎన్‌జిఒ నేతలు ఎ.విద్యాసాగర్ డి.వి.రమణ



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : మహిళా ప్రభుత్వ ఉద్యోగులు చైల్డ్ కేర్ లీవ్ (సీసీఎల్) వినియోగంపై పిల్లల వయో పరిమితిని పూర్తిగా తొలగించడంతో పాటు ఇకపై మహిళా ఉద్యోగులు, ఒంటరి పురుష ఉద్యోగులు మొత్తం 180 రోజుల చైల్డ్ కేర్ లీవ్ ను తమ ఉద్యోగ విరమణ వరకు ఎప్పుడైనా వినియోగించుకొనే అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ 70 జారీ చేయడంపై ఏపీ ఎన్జీజీవో నేతలు ఎ.విద్యాసాగర్ డి వి రమణలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గౌరవ ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి, గౌరవ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, గౌరవ మంత్రులకు సంఘ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.విద్యాసాగర్, డీవీ రమణలు ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రి ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తూ దశల వారీగా ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ వస్తున్నారని.. ఇందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. తాజా ఉత్తర్వులపై మహిళా ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పిల్లల అవసరాలు, వైద్య పరీక్షలు, అనారోగ్యం లేదా ఇతర కారణాల కోసం సర్వీసు ముగిసే వరకు ఈ లీవ్ తీసుకోవచ్చన్న ప్రభుత్వ ఉత్తర్వులపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉత్తర్వులు వెలువడిన అనంతరం మహిళా ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేయడంతో పాటు ఇందుకు కృషిచేసిన ఎ.విద్యాసాగర్, డీవీ రమణలను మంగళవారం కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. చైల్డ్ కేర్ లీవ్ విషయంలో తమ విజ్ఞప్తులను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి సానుకూల ఉత్తర్వులు వచ్చేలా కృషిచేసినందుకు కతజ్ఞతలు తెలిపారు.



ఉచిత కంటి వైద్య శిబిరం

విజయవాడ : విజయవాడలోని నవజీవన్ బాల భవన్ నీతోడు మానసిక వికాస కేంద్రంలో వాసన్ ఐ కేర్ వారు, నవజీవన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఆప్తమాలజీ టెక్నీషియన్స్ ముజుద్దీన్, హేమ బిందువు, గోపి పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరానికి యానాది కమ్యూనిటీల నుంచి పిల్లలు రావడం జరిగినది. వారికి కంటి పరీక్షలు నిర్వహించి కంటి సమస్యలు ఉన్న పిల్లలను వాసన్ ఐ కేర్ వారు ఆస్పత్రికి తరలించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపినీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ మేనేజర్ ఎండి వసంతకుమారి, నర్స్ వి.సునీత, కె.సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు

వక్ఫ్ ఆస్తుల రక్షణకు చర్యలు

ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : విజయవాడ కాళేశ్వరరావు మార్కెట్ వద్ద గల ఏపీ వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 9వ బోర్డ్ సమావేశం జరిగింది. ఈ మేరకు ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఏడాది కాలంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు పనితీరు దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఏపీ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తుల రక్షణే ప్రధాన లక్ష్యంగా అక్రమ ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 953 అక్రమ ఆక్రమణ నోటీసులు జారీ చేసి, దాదాపు 820 ఎకరాల వక్ఫ్ భూమిని రక్షించేందుకు చర్యలు చేపట్టామని, వీటి విలువ సుమారు రూ.2,000 కోట్లు ఉంటుందని తెలిపారు. కర్నూలు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో సుమారు రూ.650 కోట్ల విలువైన వక్ఫ్ భూమి విషయంలో జరిగిన 89 అక్రమ సేల్ డీడ్లను రద్దు చేయించామని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే రూ.3.50 కోట్ల అదనపు ఆదాయం సాధించి, దాదాపు 46 శాతం ఆదాయ వృద్ధి నమోదు చేసినట్లు వెల్లడించారు.

సిఆర్‌పిల ధర్నా

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ రెవిన్యూ డివిజన్ కార్యాలయం వద్ద ఎపి సిఆర్‌ఎం టీచర్స్ యునైటెడ్ ఫోరం ఆధ్వర్యంలో సిఆర్పిలు ధర్నా చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న 4034 మందికి సంబంధించిన అనేక కీలక సమస్యలు ఎన్నో సంవత్సరాలుగా నిరంతరంగా విద్యాశాఖకు సేవలు అందిస్తున్నప్పటికీ తగిన జీతభత్యాలు, ఉద్యోగ భద్రత, సేవా హక్కులు కల్పించకపోవడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. పిఆర్సి స్కేల్, ఎంటిఎస్ హెూదా, పిఎఫ్, ఇఎస్ఐ వంటి మౌలిక సదుపాయాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి బాబు, విజయబాబు, నూకరాజు, కిషోర్ బాబు, కనకరాజు, జగదీష్, లత తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఫోన్ హ్యాక్

ప్రజాశక్తి-జి కొండూరు : మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఫోన్‌ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది ప్రజలను, నాయకులను అప్రమత్తం చేశారు. సైబర్ నేరగాళ్లు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ వాట్సాప్ నుంచి డబ్బులు కావాలంటూ ఎవరైనా మెసేజ్ పెడితే దానికి ఎవరు స్పందించవద్దని సూచించారు.

ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి శక్తినిస్తోన్న అమెజాన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అమెజాన్ స్మ్భవ్ సమ్మిట్ ఆరవ ఎడిషన్‌లో స్ట్రాటజీ విడుదల చేసిన ఆర్థిక నివేదిక, ప్రకారం అభివద్ధి సాధించిందని అమెజాన్ ప్రతినిధి ఎం.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 2010 నుండి అమెజాన్ చేసిన 35 బిలియన్ అమెరికన్ డాలర్ల సంచిత పెట్టుబడులు, ఉద్యోగులకు పరిహారం, మౌలిక సదుపాయాల అభివద్ధితో సహా, భారతదేశ ఆత్మనిర్భర్ దృష్టికి గణనీయంగా దోహదపడ్డాయని తెలిపారు. కీస్టోన్ సంస్థ వెల్లడించిన దాని ప్రకారం ఈ పెట్టుబడులు అమెజాన్‌ను అతిపెద్ద విదేశీ పెట్టుబడిదారుగా, ఈ-కామర్స్ ఎగుమతులకు అతిపెద్ద తోడ్పాటుదారునిగా ఉందని తెలిపారు. దేశంలోని అగ్రశ్రేణి ఉద్యోగ సష్టికర్తలలో ఒకటిగా నిలిపాయన్నారు. రవాణా నెట్‌వర్క్‌లు, డేటా సెంటర్లు, డిజిటల్ చెల్లింపులు, డిజిటల్ మౌలిక సదుపాయాలను నిర్మించడానికి పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టిందని తెలిపారు.

పరామర్శల పేరుతో జగన్ డామా : టిడిపి



ప్రజాశక్తి - విజయవాడ సిటీ : వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి జోజినగర్‌లోని 42 ఫ్లాట్ల పేరుతో చేసిన పరామర్శ యాత్ర ప్రజలను మభ్యపెట్టే మరో నాటకమే తప్ప, బాధితుల పట్ల నిజమైన ఆవేదన కాదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్ తీవ్రంగా మండిపడ్డారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 45వ డివిజన్‌లోని 42 ఫ్లాట్ల వద్దకు వచ్చిన జగన్మోహన్ రెడ్డిలో అధికారంలో ఉన్నప్పటి అహంకారంలో ఏ మాత్రం మార్పు లేదని బేగ్ అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజారంజక పాలనతో రాష్ట్రాన్ని అభివద్ధి బాటలో నడిపిస్తుంటే, ఆ విజయాలను జీర్ణించుకోలేక జగన్ ఈర్ష్యతో విషం చిమ్ముతున్నాడని విమర్శించారు. దొంగలు, కబ్జాకోరులు, దోపిడీదారులను వెనకేసుకొని నిజాయితీగా పనిచేస్తున్న ప్రజాప్రతినిధులపై బురదజల్లడం సిగ్గుచేటు చర్య అని అన్నారు. జగన్ రాజకీయ స్క్రిప్ట్ పూర్తిగా ఫెయిల్ అయిందని అన్నారు. 42 ఫ్లాట్ల బాధితులకు న్యాయం జరిగే వరకూ న్యాయ సహాయం అందిస్తామని ఎంపీ చిన్ని , స్థానిక శాసనసభ్యులు సుజనా ఇప్పటికే స్పష్టంగా ప్రకటించారని గుర్తు చేశారు.

ప్రకృతి వైద్యంతో ఆరోగ్య జీవనం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి, అసమతుల ఆహారం, శారీరక అలసత్వం కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని, ప్రకృతివైద్యం ద్వారా వీటికి ఉత్తమ చికిత్స చేయవచ్చని ప్రముఖ ప్రకృతివైద్య నిపుణులు డాక్టర్ కె.వై.రామచంద్రరావు అన్నారు. వన్ ఎర్త్ వన్ లైఫ్ సంస్థ సహకారంతో కె.బి.ఎన్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం నిర్వహణలో మంగళవారం ప్రకతివైద్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామచంద్రరావు మాట్లాడుతూ శుద్ధమైన ఆహారం, స్వచ్ఛమైన నీరు, పరిశుభ్రమైన గాలి, నియమిత వ్యాయామం, యోగా- ధ్యానం, తగిన విశ్రాంతి వంటి సహజ అంశాల ద్వారా శరీరం- మనస్సు మధ్య సమతుల్యతను సాధించడం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో వన్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఇ.లీలాకుమారి,పొట్టి శ్రీరాములు ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షులు చలవాది మల్లికార్జునరావు,వైస్ ప్రిన్సిపాల్ పి.ఎల్.రమేశ్, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు, ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎం.శాంతిబాబు, డి.పవన్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల హాస్టల్ తనిఖీ

ప్రజాశక్తి జి.కొండూరు: మండలంలోని కుంటముక్కల గ్రామంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం (బాలికలు) గురుకుల పాఠశాలను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ తల్లికి వందనం పథకం అందరికీ వర్తింప చేశారా, భోజనం మెనూ సరిగా అమలవుతుందా? అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొన్ని దీర్ఘ కాలిక సమస్యలను విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సంబంధిత మంత్రిత్వ మాట్లాడి వాటిని పరిష్కరిస్తామని హాస్టల్ వార్డెన్‌కు విద్యార్థులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే క్రీడాస్థలం బాగు చేయమని విద్యార్థులు అడగగా చేస్తానని హామీ ఇచ్చి స్పోర్ట్స్ కిడ్స్ కూడా తన సొంత నిధులతో ఇస్తానని ఎమ్మెల్యే విద్యార్థినీలకు హామీ ఇచ్చారు.

కళింగ కోమటి వైశ్య కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణస్వీకారం



ప్రజాశక్తి- విజయవాడ సిటీ: ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ఆయా వర్గాల సంక్షేమానికి కషి చేస్తానని కళింగ కోమటి, కళింగ వైశ్య సంక్షేమ అభివద్ధి కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు అన్నారు. విజయవాడ రూరల్ గొల్లపూడి మైలురాయి సెంటర్‌లోని బీసీ సంక్షేమ భవన్‌లో మంగళవారం కళింగ కోమటి, కళింగ వైశ్య సంక్షేమ అభివద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా గోవింద రాజులు, 15 మంది డైరెక్టర్లు బి. శ్రీకాంత్, డోకి రాజేష్, జామి వెంకట రావు, వారణాసి మల్లేశ్వర రావు, పొట్నూరు అప్పారావు, పొట్నూరు కష్ణమూర్తి, పొట్నూరు రమేష్, తూమల రమేష్, రవిశంకర్ గుప్త, సుంకరి సాయి రమేష్, తంగుడు సంతోష్ కుమార్, కోరాడ శ్రీనివాసరావు, ఎస్. మధుబాబు, వారణాసి శివ కుమార్, వి. సంతోష్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అచ్చెన్నాయుడు, ఎస్. సవిత, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు మాట్లాడుతూ తమపై ఉంచిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వహిస్తామని అన్నారు.

పర్యాటక కేంద్రంగా సాగర సంగమం

అటవీ అధికారి శివరామ్

ప్రజాశక్తి-కోడూరు: సాగర సంగమ పర్యాటక అభివద్ధికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక ప్రణాళికతో కృషి చేస్తున్నారని అటవీ శాఖ ఓ.ఎస్.డీ ఎన్.వీ.శివరాం తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మంగళవారం అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, అటవీ శాఖ ఓ.ఎస్.డీ. ఎన్.వీ.శివరాం కోడూరు మండలం పాలకాయతిప్పలో మత్స్యకారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ పర్యాటక బోట్లతో తమ జీవనాధారమైన వేటపై ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ జీవనోపాధిని దష్టిలో ఉంచుకొని తాము వలలు కట్టుకునే రేవు మార్గంలో బోట్లు నడిపి, తాము బోట్లు నిలుపుకునే ప్రదేశంలో పర్యాటక బోట్ల జెట్టి నిర్మాణం ఆలోచన విరమించుకోవాలని మత్స్యకారులు విజ్ఞప్తి చేశారు. సాగర సంగమానికి అటవీ శాఖ కాటేజ్ ముందు నుంచి సంగమ స్థానం వరకూ రోడ్డు మార్గం ఏర్పాటు చేసుకోవాలని మత్స్యకారులు విజ్ఞప్తి చేశారు. తాము వలలు కట్టుకునే మార్గంలో పర్యాటక బోట్లు రాకపోకలు సాగిస్తే తమ వలలు తెగిపోయి నష్టపోతామని



మత్స్యకారులు వాపోయారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ మత్స్యకారుల పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక ప్రేమ ఉందన్నారు. మత్స్యకారుల ఆర్థిక అభివద్ధి గురించి పవన్ కళ్యాణ్ నిరంతరం తపిస్తారని తెలిపారనీ, కాబట్టే తమ అటవీ శాఖ వారి ఓ.ఎస్.డీ.ని పంపించారని ఎమ్మెల్యే తెలిపారు. సాగర సంగమం పరమ పవిత్ర ప్రదేశం కనుక యాత్రికులకు సంగమ స్నానం చేసే అవకాశం కల్పించాల్సిన అవసముందని దానికి ప్రత్యేక రహదారి ఏర్పర్చాలని చెప్పారు. మత్స్యకారుల జీవనోపాధికి ఎలాంటి ఇబ్బంది లేకుండా పర్యాటక అభివద్ధికి అనుగుణంగా తాము చర్చించి ప్రణాళిక రూపొందిస్తామని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, ఓ.ఎస్.డీ శివరాం మత్స్యకారులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పాలకాయతిప్ప బీచ్ కు వచ్చే పర్యాటకుల వద్ద టోల్ వసూలు సహా, పలు సమస్యలను వారి దష్టికి తీసుకురాగా, ఇక్కడి సమస్యలు ఇప్పటికే ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అసెంబ్లీ ద్వారా ప్రభుత్వం దష్టికీ, నేరుగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దష్టికి తీసుకు వెళ్ళటంతో ఉప ముఖ్యమంత్రి ఆదేశాలు, ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధతో తాను ఇక్కడికి వచ్చినట్లు ఓ.ఎస్.డీ శివరాం తెలిపారు. ఇక్కడి పరిస్థితిపై తాము చర్చించి పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పాలకాయతిప్ప బీచ్ వద్ద ఉన్న అటవీ శాఖ కాటేజీని ఎమ్మెల్యే, ఓ.ఎస్.డీ సందర్శించారు. కాటేజీలో సౌకర్యాలు పరిశీలించారు. కార్యక్రమంలో అటవీ శాఖ ఏలూరు రేంజ్ డివిజనల్ ఫారెస్ట్ అధికారిణి వీ.విజయలక్ష్మి, ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీసాయి, ఫారెస్ట్ సెక్షన్ అధికారిణి టీ.నాగమణి, పోలీస్ శాఖ అవనిగడ్డ సీఐ యువకుమార్ పాల్గొన్నారు.

ఫ్యామిలీ సర్వేపై శిక్షణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండలంలో నిర్వహించే యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే(యూఎఫ్ఎస్)పై అవగాహన కొరకు శిక్షణా కార్యక్రమం గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే అమలుపై మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ శిక్షణ కార్యక్రమం మండల పరిషత్ అభివద్ధి అధికారి ఎండీ ఇమ్రాన్, ఉప మండల పరిషత్ అభివద్ధి అధికారి వి.ఎలీషారావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా యూఎఫ్ఎస్ యాప్ వినియోగం, కుటుంబ స్థాయి వివరాల సేకరణ, డేటా నమోదు విధానం తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించబడింది. ఈ యాప్‌కు సంబంధించి శిక్షణను చంద్రాల గ్రామ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్(డబ్ల్యూఈఏ) రాజశేఖర్ అందించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావడానికి ఈ సర్వే ఎంతో ఉపయోగకరమని అధికారులు తెలిపారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకు మండలంలో అన్ని గ్రామాల ప్రజలు సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని వారు సూచించారు. కార్యక్రమంలో మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ పి.బలరాం, డెప్యూటీ ఎంపీడీవో అంజనాదేవి, కార్యదర్శులు ఏజేఎల్ నరసింహారావు, పామర్తి శివ నాగమల్లేశ్వరరావు, రఘు, రాజేంద్ర, భాగ్యరాజు, బలగం వెంకట రమణ, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-మొవ్వ: కష్ణాజిల్లా 51వ నూతన జనరల్ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ మొవ్వ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం రవీంద్రబాబు, ఎం రత్నగిరి రావు తెలిపారు. ఈనెల 21న బంటుమిల్లిలో జరిగే 51 నూతన జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రమైన మొవ్వలో కరపత్ర ఆవిష్కరణ చేశారు. ఈ సమావేశంలో ఎం రవీంద్రబాబు మాట్లాడుతూ బంటుమిల్లిలో జరిగే నూతన జనరల్ కౌన్సిల్ సమావేశాలకు మొవ్వ మండలం నుండి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల మహిళా



గుడ్లవల్లేరులో...



మొవ్వలో...

కార్యదర్శులు వి.శివపార్వతి, యన్.నాగలక్ష్మి మరియు జిల్లా కౌన్సిలర్ ఆర్.లంకేశ్వరరావు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు:** యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21న బంటుమిల్లిలో జరిగే కష్ణాజిల్లా కౌన్సిల్ మహా సభల సమావేశ ఆహ్వాన కరపత్రికను గుడ్లవల్లేరు మండల యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని మంగళవారం గుడ్లవల్లేరు మండల విద్యాశాఖాధికారి జి.జగన్మోహనరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు అందరిని జిల్లా కౌన్సిల్ మీటింగ్‌కు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ అధ్యక్షుడు డీవీఎమ్ రామకష్ణ, ప్రధాన కార్యదర్శి కె.వెంకటరావు, జిల్లా కార్యదర్శి ఏవీ వరలక్ష్మి, ఆ సంఘ నేతలు జి.రాజేంద్రప్రసాద్, కె.రత్నం గారు, కేఎల్ శ్రీనాథ్, నాగరాజు, వీవీ కోటేశ్వరరావు, హైస్కూల్ హెచ్ఎమ్ డి.పద్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

23న అమరవీరుల సంస్మరణ సభ

ప్రజాశక్తి-మొవ్వ: ఈ నెల 23వ తేదీన కృష్ణాజిల్లా ఘంటసాల మండలంలోని శ్రీకాకుళంలో సిపిఐ శత జయంతి సభ సందర్భంగా నిర్వహించే అమరవీరుల సంస్కరణ సభకు జిల్లాలోని ప్రాంతాల నుంచి కార్యకర్తలు నాయకులు తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సిపిఐ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య తదితరులు పాల్గొంటారని వివరించారు. మొవ్వ మండలం కూచిపూడి పెదపూడి సెంటర్లోని సిపిఐ కాంచన రావు భవనంలో మంగళవారం నిర్వహించిన సిపిఐ సమితి నియోజకవర్గస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల18న జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలలో ఆందోళన కార్యక్రమం నిర్వహించి నిరసన తెలపాలని సూచించారు. ఈ సమావేశంలో పామర్రు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి చందోలు నాగేశ్వరరావు, ప్రత్యేక ఆహ్వానితులుకాకర్ల చంద్రశేఖర రావు, పరుచూరి అజయ్ బాబు, శాఖ కార్యదర్శులు కొండా నాగేశ్వరరావు (కూచిపూడి), బోరుకాటి నరసింహారాజు (కోసూరు), జువ్వనపూడి రవి (భట్ల పెనుమర్రు) పాల్గొన్నారు.

విద్యార్థులకు నైపుణ్య శిక్షణ

ప్రజాశక్తి-బంటుమిల్లి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టాలీ విత్ జీఎస్టీ అనే అంశంపై వారం రోజుల శిక్షణా కార్యక్రమం మంగళవారం నుండి ప్రారంభమైంది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.జగన్ మోహనరావు ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముంబై, హైదరాబాద్ ,బెంగళూరు మొదలైన చోట్ల బ్రాంచీలుగా కలిగిన ప్రముఖ"ఎక్సెల్ ఆర్. ఈడి.టెక్ .ప్రైవేట్ లిమిటెడ్" వారి సహకారంతో ఈ శిక్షణ జరుగనుంది. శనివారం వరకు జరగబోయే .ఈ శిక్షణా కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ప్రిన్సిపాల్ డాక్టర్. జగన్మోహన్రావు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి కంప్యూటర్స్ శాఖాధిపతి డాక్టర్. కె. సత్యరాజేష్ సారథ్యం వహిస్తున్నారు.

సమస్యలను వెంటనే పరిష్కరించాలి : ఆర్‌డిఓ

ప్రజాశక్తి-పామర్రు: పాలనాపరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని మచిలీపట్నం ఆర్డీఓ స్వాతి అన్నారు. మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో రికార్డులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాలనకు మంచి పేరు వచ్చేలా స్థానిక కార్యాలయానికి ప్రజల నుండి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్యాలయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవికాంత్, ఆర్ ఐ రాము,డిటి గోపాలరావు,ఏవో అనయ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి-కోడూరు: కోడూరు ఊటగుండం ప్రధాన రహదారి పది కిలోమీటర్ల మేరకు 2 కోట్ల 40 లక్షల నాబార్డ్ నిధులతో నిర్మిస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. మంగళవారం ఊటగుండం గ్రామంలో రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. గ్రామీణ ప్రాంత రహదారుల అభివద్ధికి కూటమి ప్రభుత్వం కతనిచ్చయంతో పనిచేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య, పిఎసిఎస్ చైర్మన్లు, అధికారులు స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ముగిసిన ఆటల పోటీలు

ప్రజాశక్తి-మొవ్వ: ప్రతి విద్యార్థి చదువుతో పాటు ఆటలలో కూడా పాల్గొని గ్రామానికి పాఠశాలలకు మంచి పేరు తేవాలని కూచిపూడి ఎస్ఐ పి శిరీష పిలుపునిచ్చారు. కూచిపూడి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన కబడ్డీ,టగ్‌ఆఫ్ వార్ పోటీల ముగింపు సందర్భంగా మంగళవారం సాయంత్రం బహుమతి ప్రధానోత్స వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి రోటరీ క్లబ్ అధ్యక్షుడు జొన్నలగడ్డ హనుమ కుమార్, కార్యదర్శి బిహెచ్ రామశేష సాయి, కన్వీనర్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు, రోటరీ క్లబ్ సభ్యులు పిన్నమనేని గోపాలకష్ణ, వీరాబత్తిన రవి, పాగోలు రమేష్ బాబు, గారపాటి వెంకటరత్నం, కోనేరు మంజునాథ్ కటకం పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.



చర్చి ప్రారంభం

ప్రజాశక్తి-గుడివాడ : నూతన దేవాలయంలో అడుగు పెట్టిన ప్రతి ఒక్కరికి శుభములు కల్గుతాయాని విజయవాడ మేత్రసన బిషప్ తెలగతోటి రాజారావు అన్నారు. మంగళవారం గుడివాడ రూరల్ మండలంలోని లింగవరంలో మౌంట్ కార్మేల్ (ఆర్‌సియం)చర్చి విచారణ గురువు గుజ్జుల మైఖేల్ అధ్వర్యంలో భక్తులచే నిర్మించిన అరోగ్యమాత దేవాలయాని బిషప్ తెలగతోటి రాజారావు ప్రారంభించి ప్రతేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహయ గురువు ప్రతాప్, దేవాలయం ఉపదేశి తోట క్రీస్తురాజు, యేలేటి విలియంజ్యోషి, ఆర్.రాజు తదితరులు పాల్గొన్నారు.

18న ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-గుడివాడ: ఈ నెల 18వ తేదిన పోట్లూరి గంగాధరరావు ఫంక్షన్ హాల్‌లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు డా.మాంగటి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాములు శిబిరాన్ని ప్రారంభిస్తారన్నారు. ఈ అవకాశాన్ని గుడివాడతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పోలీసుల ప్రతిష్టను పెంచాలి : ఎస్‌పి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

పోలీస్ శాఖ ప్రతిష్ట పెంపొందించేలా నూతనంగా కానిస్టేబుళ్లుగా ఎంపికైన వారు విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు సూచించారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డ్ కానిస్టేబుల్ ఎంపికకు నిర్వహించిన రాత పరీక్ష, శారీరక దారుఢ్య పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి కొత్తగా ఎంపికైన పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులకు ఈ నెల 22 నుండి తొమ్మిది నెలల పాటు శిక్షణ ప్రారంభం కానున్న నేపథ్యంలో కృష్ణాజిల్లాకు ఎంపిక కాబడిన 165 మంది లో (సివిల్ - 117 మంది పురుషులు- 73 మంది మహిళలు-44, ఏపీ ఎస్ పి - 48)అభ్యర్థులకు జిల్లా పోలీస్ పెరేడ్ మైదానం లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అభినందనలు తెలిపారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలోకి నూతనంగా ప్రవేశిస్తున్న అభ్యర్థులందరికీ అభినందనలు తెలిపారు. పోలీసు ఉద్యోగం అనేది అత్యంత బాధ్యతతో కూడినదని, ఇకపై వ్యక్తిగతంగా మరియు వత్తిపరంగా ప్రతి ఒక్కరూ హుందాగా వ్యవహరించాలని సూచించారు.నేటి కాలంలో టెక్నాలజీ వినియోగం విస్తతంగా పెరుగుతున్నందున, శిక్షణా కాలంలో శారీరక దఢత్వంతో పాటు సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో కానిస్టేబుల్ స్థాయిలో అందించే సేవలపైనే లా అండ్ ఆర్డర్ వ్యవస్థ ఆధారపడి ఉంటుందని, ప్రత్యేకంగా సైబర్ నేరాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ స్థాయికి రావడానికి కుటుంబ పరంగా సమాజ పరంగా ఎన్నో ఆటుపోట్లను చవిచూసే



ఉంటారని కావున మీరు ఉద్యోగం సాధించడంలో ఎదుర్కొన్న ప్రతి ఒక్క సవాలను నవ్వుతూ స్వీకరించి పోలీస్ శిక్షణ కేంద్రంలో అందిస్తున్న సదుపాయాలను అందిపుచ్చుకొని 9 నెలల శిక్షణను విజయవంతంగా పూర్తి చేయాలని, పోలీస్ శాఖ ప్రతిష్ట పెంపొందించేలా మీ యొక్క విధి నిర్వహణ కనపరచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి నాయుడు , అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ బి సత్యనారాయణ , ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పేరు మార్పుపై ఆందోళన

ప్రజాశక్తి- నందిగామ : మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టం పేరు మార్చడాన్ని వ్యతిరేకంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నందిగామ మండలం చందాపురం గ్రామంలో మంగళవారం ఉపాధి కార్మికులు కేంద్ర ప్రభుత్వ జిఒ కాపీలను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ మాట్లాడుతూ ఉపాధి కార్మికులకు కనీసం వేతనం రూ.500 ఇవ్వాలని, 360 రోజులు పని కల్పించాలని, ఉపాధి కార్మికులకు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వికసిత్ భారత్ పేరు తొలగించి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంగా పేరు మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సయ్యద్ ఖాసిం, సిఐటియు నందిగామ కార్యదర్శి కటారపు గోపాల్, ఆశా వర్కర్ల సంఘం



నాయకులు మన్నెం తిరుమల దేవి, సిఐటియు నాయకులు గోపి నాయిక్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు షేక్ హుస్సేన్, పలువురు ఉపాధి కూలీలు, మేట్లు తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానానికి విరాళం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : హైదరాబాబాద్‌కు చెందిన పందనబోయన తిరుమలయ భార్య మహాలక్ష్మమ్మ శ్రీ తిరుపతమ్మ అమ్మవారి నిత్య అన్నదానంనకు రూ.10116లు విరాళంగా అందజేశారు. ఆలయ సూపర్నెండెంట్ నాగేశ్వరరావు, టెంపుల్ ఇన్స్పెక్టర్ శశికపూర్‌లకు గురువారం అందజేశారు. అమ్మవారి దర్శనం అనంతరం దాతలకు అర్చకులు అమ్మవారి ప్రసాదాలు అందజేశారు.

కరపత్రాలు ఆవిష్కరణ



ప్రజాశక్తి-మైలవరం : ఈ నెల 21న తిరువూరులో జరిగే యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా నాలుగవ కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మండలంలోని వెల్వడం జడ్పీహెచ్‌ఎస్‌లో యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయుల సమస్యల గురించి, 12వ పిఆర్సి, ఆర్థిక బకాయిలు, ఉపాధ్యాయుల బోధనేతర పనుల గురించి చర్చించి భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తారని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కే గంగరాజు, మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు తిరుపతిరావు, వసంతరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ సహాధ్యక్షులు బి బాలాజీ, దాసరి శ్రీను, పాల్గొన్నారు.

పాత రేపూడిని పంచాయతీగా చేయాలి



ప్రజాశక్తి-ఏ.కొండూరు : రేపూడి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పాత రేపూడి గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని పాత రేపూడి గ్రామస్తులు నిరసన తెలిపారు. తాము నివసిస్తున్న పాత రేపూడిలో ఎస్‌సి, ఎస్‌టి, ఎస్‌టి, బిసి కులాలకు చెందిన సుమారు 2 వేల నుండి 2400 మంది ప్రజలు నివసిస్తున్నారని, పాత రేపూడిలోని ప్రజలు ప్రభుత్వపరమైన పనుల కోసం రెండున్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న కొత్త రేపూడికి వెళాల్సి వస్తుందని చెప్పారు. పాత రేపూడి వాసుల ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం ప్రత్యేక పంచాయతీ చేయాలని ఈ నెల 3న జీవో 97ను విడుదల చేసిందన్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో నిరసన కార్యక్రమాలు చేయాల్సి వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసీ చైర్మన్ మాజీ సర్పంచ్ కటారి కోటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి మలమంటి ఏలియా, గ్రామ పంచాయతీ సభ్యులు ఎం ప్రకాశం, కృష్ణకుమారి, పాల్గొన్నారు.



రహదారి సమస్యను పరిష్కరించాలని రైతుల ఆందోళన

ప్రజాశక్తి-జి.కొండూరు : మండలంలోని కుంటముక్కల, చిన్న నందిగామ గ్రామాలకు సంబంధించి రైతుల దారి సమస్య, భూ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జి.కొండూరు మండల రెవెన్యూ కార్యాలయం వద్ద మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పివి ఆంజనేయులు మాట్లాడుతూ కుంటముక్కల గ్రామంలో 22 మంది రైతులకు సంబంధించి వారి వ్యవసాయ భూములకు వెళ్లకుండా గ్రామంలో కొందరు రాజకీయ భూస్వాములు కంచ వేసి నిర్బంధిస్తున్నారని మండిపడ్డారు. గ్రామంలోని కొందరు భూస్వాములు పేదల భూములను చేజిక్కించుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తక్షణమే అధికారులు భూ సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళతామని హెచ్చరించారు. అలాగే చిన్న నందిగామ భూ పోరాట బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జి కొండూరు మండల మాజీ కార్యదర్శి పంది సాంబశివరావు, కోటేశ్వరరావు, సిపిఎం మైలవరం మండలం కార్యదర్శి చాట్ల సుధాకర్, ఇబ్రహీంపట్నం సిపిఎం మండల కార్యదర్శి యం.మహేష్, రైతులు పాల్గొన్నారు. ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు తహశీల్దార్ వచ్చి అర్జీలు స్వీకరించారు. రికార్డులను పరిశీలించి బాధిత రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

పాలకవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో నూతన పాలకవర్గం తొలి సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి గౌరవ అధ్యక్షులుగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) హాజరై నూతన



పాలకవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ రైతులకు మేలు చేసే విధంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ, వైస్ చైర్మన్ అడుసుమల్లి ప్రభాకర్, కట్టా వెంకట నరసింహారావు, ధూళిపాళ్ల లక్ష్మణరావు, యానాల గోపీచంద్, మన్నె శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 18న యూటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో విజయవాడలోని ఆలంకార్ థియేటర్ సమీపంలో ఉన్న ధర్నా చౌక్ వద్ద ధర్నా చేస్తున్నట్లు యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు యం.కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి జె సుధానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ధర్నాకు జగ్గయ్యపేట నియోజకవర్గం నుండి ఎక్కువమంది ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

షటిల్ టోర్నీ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల స్థాయిలో "ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ" ఆధ్వర్యంలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో జరిగే షటిల్ టోర్నీ పోస్టర్‌ను స్థానిక ఎస్‌ఐ ఎస్ శ్రీను విడుదల చేశారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ లాంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు చాట్ల విజయకుమార్, గౌరవ సలహాదారుడు ప్రత్తిపాటి పాల్ఇమ్మానుయేలు, అచ్చియ్య, పాల్గొన్నారు.

వేదాద్రి ఎత్తిపోతల మరమ్మతులకు నిధులు విడుదల

ప్రజాశక్తి- నందిగామ : కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం మరమ్మత్తుల కోసం రూ.15 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన సందర్భంగా తంగిరాల సౌమ్య నందిగామ పట్టణం కాకాని నగర్‌లోని తమ కార్యాలయంలో రైతులు, రైతు నేతలు, కూటమి నేతలతో కలిసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోడీ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం ఈ ప్రాంత రైతాంగానికి చిరకాల స్వప్నమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లాల్ బహుదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోటా వీరబాబు, డీసీ చైర్మన్ రాటకొండ చంద్రశేఖర్, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, పాల్గొన్నారు.



యుటిఎఫ్ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి- నందిగామ : విద్యారంగా ఉపాధ్యాయ సమస్యలపై నికరంగా పోరాడి యూటీఎఫ్ భవిష్యత్తు కర్తవ్యాలు నిర్ణయించే యుటిఎఫ్ కౌన్సిల్ సమావేశం జయప్రదం చేయాలని యుటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. ఈ నెల 21వ తేదీన తిరువూరులో జరగబోవు నాలుగవ యుటిఎఫ్ నూతన జిల్లా కౌన్సిల్ సమావేశ కరపత్రాలను యుటిఎఫ్ నందిగామ ప్రాంతీయ కార్యాలయంలో యుటిఎఫ్ నాయకులు మంగళవారం రాత్రి ఆవిష్కరించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మహేశ్వర వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బొద్దుకోలు రమణయ్య, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.ఎన్.ఎస్ బెనర్జీ ,గడ్డం లక్ష్మీనారాయణ, బిట్ర వెంకటరమణ, షేక్ నాగుల్ మీరా, చందర్లపాడు మండల అధ్యక్షులు రామారావు పాల్గొన్నారు.

ఆటల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆటల పోటీలను మంగళవారం పట్టణంలోని ఆర్టీసీ డిపో గ్రౌండ్‌లో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా వివిధ మండలాల ఎంఈఓలను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆధార్ శిబిరం ఏర్పాటు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఆధార్‌లో తప్పొప్పుల సవరణకు పట్టణంలోని నాగార్జున హైస్కూల్లో మంగళవారం ఆధార్ శిబిరం ఏర్పాటు చేశారు. సచివాలయ ఆధ్వర్యంలో సెంటర్ నిర్వహిస్తున్నారు. నాగార్జున హైస్కూల్ ప్రిన్సిపాల్ చావా కృష్ణయ్య, ఇతర అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని ఎపిఎం రామకృష్ణ తెలిపారు. మంగళవారం చైతన్య మహిళా మండల సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎం రామకృష్ణ మాట్లాడుతూ మండలంలోని రైతులు అందరూ ప్రకతి వ్యవసాయ పద్ధతుల్లో వ్యవసాయం చేసే విధంగా మండల సమాఖ్య బాధ్యత తీసుకోవాలని, అలాగే మహిళలు ఇంటి వద్ద ఉన్న ఖాళీ స్థలాల్లో పెరటి తోటలు పెంచుకోవాలని, తద్వారా మంచి ఆహారాన్ని ఉత్పత్తి చేయడమే కాకుండా ఆ కుటుంబానికి కూరగాయలకు అయ్యే ఖర్చును తగ్గించవచ్చని తెలిపారు. ప్రకతి వ్యవసాయం చేసే రైతులకు మహిళా సమాఖ్య ద్వారా రుణలు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ప్రవీణ్ రాథోడ్, మన్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీపురంలో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలంలోని మల్లెల, లక్ష్మీపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి పి.పద్మ మంగళవారం నిర్వహించారు. రైతులందరూ రబీ సీజన్ లో సాగు చేసిన పంటలను మీ రైతు సేవా కేంద్రంలో ఈ పంట నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ సీజన్ లో సాగు చేస్తున్న వరి, మొక్కజొన్న పంటల బీమా కొరకు ఎకరానికి 126 రూపాయలు చెల్లించి కామన్ సర్వీస్ సెంటర్ నందు నమోదు చేయించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

జెఆర్‌సి కళాశాల ప్రిన్సిపాల్‌కు సన్మానం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: రాష్ట్ర స్థాయిలో ఈ నెలలో నెల్లూరులో జరిగిన మాస్టర్స్ ఆథెటిక్స్‌లో జెఆర్‌సి కళాశాల విద్యార్థులు మూడు కాంస్య పాతకాలు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జె వెంకటేశ్వర్లు (అబ్బులు మాస్టర్)ను శ్రీ వాసవి సేవా సమితి సోమవారం రాత్రి అమ్మాణి కళాశాలలో ఘనంగా సత్కరించారు. జాతీయ స్థాయి వాకింగ్, హై జంపింగ్, రన్నింగ్ పోటీలకు జగ్గయ్యపేట



నుంచి ఎంపికవ్వడం గర్వకారణమని శ్రీ వాసవి సేవా సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకరపర్తి సోమేశ్వర రావు, జిల్లా వాసవి సేవా సమితి గౌరవ అధ్యక్షుడు పేరూరి వెంకట లక్ష్మి నరసింహారావు, జెర్స్ చైర్మన్ రంగాపురం నరసింహారావు, శ్రీవాసవి సేవా సమితి జిల్లాకార్యదర్శి పెనుగొండ రామకష్ణ, కోశాదికారి కంభం పాటి రవి కుమార్, ఆర్యవైశ్య సంఘం వర్తకవాణిజ్య కమిటీ చైర్మన్ కొత్త పురుషోత్తమ్, అమ్మాణి కాలేజీ ప్రిన్సిపాల్ పెడ్రి మరి సుధీర్ దుశ్శలువా, పుష్పగుచ్చాలతో సత్కారిచారు.

పొట్టి శ్రీరాములు చిత్రపటం అందజేత

ప్రజాశక్తి-వత్సవాయి : ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి రోజున వత్సవాయి మండల తహశీల్దార్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు ఫోటోను మాసిపోయిన పాత అట్ట ముక్కకు అంటించి చేసిన వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. సోషల్ మీడియాలో వచ్చిన విషయాన్ని గ్రహించిన ఆల్ ఇండియా



యూత్ ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు మంగళవారం తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి పొట్టి శ్రీరాములు చిత్రపటాన్ని తహశీల్దార్‌కు బహూకరించారు. ఈ సందర్భంగా కరిసే మధు మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడి చిత్రపటాన్ని సరైన గౌరవంతో ఏర్పాటు చేయకపోవడం సరికాదన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి రోజున తహశీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటం నిర్లక్ష్యంగా ఉంచడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒక చిత్రపటానికి జరిగిన అవమానం కాదని, ఆంధ్రుల చరిత్రకే అవమానమని కరిసే.మధు వ్యాఖ్యానించారు.

సహకార ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): సహకార సంఘ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా సహకార శాఖాధికారి కార్యాలయం వద్ద సహకార సంఘాల ఉద్యోగుల ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తోట కృష్ణారావు, వి.రాజేశ్వరరావు మాట్లాడుతూ జిఓ నెంబరు 36ను తక్షణమే అమలు చేసి, 2019, 2024కు సంబంధించిన పెండింగ్ వేతన సవరణలు చేయడంతో పాటు, అప్పటివరకు మధ్యంతర భతి చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రాట్యుటీ సిలింగ్ పేరుతో రూ.2 లక్షలకే పరిమితం చేస్తున్న విధానాన్ని రద్దు చేసి,


మొవ్వలో...

గ్రాట్యుటీ చట్టం ప్రకారం పూర్తి గ్రాట్యుటీ చెల్లించాలన్నారు. సహకార సంఘాల్లో పనిచేసే ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా రిటైర్మెంట్ వయస్సును 62 సంవత్సరాలుగా అమలు చేయాలన్నారు.ఉద్యోగులకు కనీసం రూ.5 లక్షల ఆరోగ్య బీమా కల్పించాలన్నారు. అలాగే ఉద్యోగి సేవలో ఉండగానే మరణిస్తే కుటుంబానికి భరోసాగా రూ.20 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే అనేక సంఘాల్లో అమలులో ఉన్న డ్యూటీ నందు జీతాలు నిలిపివేసే విధానాన్ని రద్దు చేయాలన్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జె.రామాంజనేయులు మాట్లాడుతూ 2019 తర్వాత సంఘాల్లో చేరిన ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. పి.ఎ.సి.ఎస్‌లను పక్కనపెట్టి జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల ద్వారా నేరుగా రైతులకు రుణాలు ఇవ్వడం వల్ల రైతులకు సమయానికి రుణాలు అందకపోవడమే కాకుండా పి.ఏ.సి.ఎస్‌లు నిర్వీర్యం అవుతున్నాయని కాబట్టి ఈ విధానాన్ని మార్చి అన్ని సేవలను సహకార సంఘాల ద్వారానే రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వి.వి. కె రామమోహనరావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జె. రామాంజనేయులు, రాష్ట్ర


బందరులో...

ఉపాధ్యక్షులు టి. హనుమంతరావు, రాష్ట్ర నాయకులు చంద్ర రవికుమార్, జిల్లా సెక్రటరీ నాగరాజు, నాయకులు ఎల్.వి.చక్రవర్తి, బీవీ. సుబ్బారావు, అడపా శ్రీనివాసరావు పాల్గొన్నారు. **మొవ్వ:** యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్ పిలుపుతో వాణిజ్య బ్యాంకుల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. వారానికి ఐదు రోజులు మాత్రమే విధులు నిర్వహించేందుకు డిమాండ్ చేస్తూ ఈ ప్రదర్శనలు నిర్వహించారు దీనిలో భాగంగానే పెదపూడి యూనియన్ బ్యాంక్ సిబ్బంది మేనేజర్ సిహెచ్ పరమేష్ ఆధ్వర్యంలో తమ డిమాండ్ అమలు పరచాలని బ్యాంకు ముందు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ నిరసన కూచిపూడి, నిడుమోలు, పెదముత్తేవి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మొవ్వ, కోసూరు ఇండియన్ బ్యాంక్, భట్ల పెనుమర్రు, నిడుమోలు, కాజ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మొవ్వ బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది తమ బ్రాంచ్ లు ముందు నిరసన ప్రదర్శన నిర్వహించారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-చల్లపల్లి: మంగళవారం మండల పరిధిలోని చల్లపల్లి సిబిసిఎన్‌సి చర్చ్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాస్టర్ రెవరెండ్ పెరికి దేవదానం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలో విశ్రాంత డిఎస్పి రాజేంద్రప్రసాద్, రెవ.రెండ్ డి. మోజెస్, లాజరస్ లు ముఖ్యఅతిథిగా పాల్గొని క్రిస్మస్ సందేశాన్ని అందించారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.



మ్యాజిక్ బస్‌తో కెయు అవగాహన

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: కృష్ణా యూనివర్సిటీ పలు సంస్థల తో చేసుకుంటున్న అవగాహన ఒప్పందాల్లో భాగంగా మంగళవారం మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సంస్థతో ఎం ఓ యూ కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సంస్థ ఐబీఎం సంస్థతో సమన్వయంగా రానున్న 11 నెలల కాలంలో కృష్ణా యూనివర్సిటీలోని కళాశాలలు, దాని అనుబంధ కళాశాలలకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వంటి అత్యాధునిక సాంకేతిక టూల్స్ తో లైఫ్ అండ్ ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ మీద విద్యార్థులకు శిక్షణా తరగతులు నిర్వహించనుంది. ఈ అవగాహన ఒప్పందంలో వర్సిటీ ఉపకులపతి ఆచార్య కె రాంజీ, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, వర్సిటీ శిక్షణ, ఉపాధి అవకాశాల డైరెక్టర్ ఆచార్య వై కె సుందరకృష్ణ, మ్యాజిక్ బస్ సంస్థ నుండి డీజీఎం డి శేఖర్‌బాబు పాల్గొన్నారు.

మర్రెడ్డి రామకోటయ్య వర్ధంతి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: మండలంలోని యాకమూరు గ్రామంలో మర్రెడ్డి రామకోటయ్య 23వ వర్ధంతి సభ మర్రెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సభకు మాజీ వ్యవసాయ శాఖ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు హాజరై స్మారక ఉపన్యాసం చేశారు. మర్రెడ్డి రామకోటయ్య గ్రామ ప్రథమ సర్పంచిగా



పేదలకు ఎనలేని సేవలు అందించారని, ఈ ప్రాంతంలో చెరుకు రైతు ఉద్యమంలో పాల్గొని రైతాంగ సమస్యలపై ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతాంగ వ్యతిరేక విధానాలకు ప్రజలు ప్రభుత్వాలకు ఎదురు తిరగాలని, రామకోటయ్య ఆశయాలను ముందుకు తీసుకోవటానికి ఈ ప్రాంత రైతులు కృషి చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాల్లో రైతులు తీవ్ర నష్టపోతున్నారని, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఈ ప్రభుత్వ వ్యవహరిస్తుందని అన్నారు. రాబోయే కాలంలో జరగబోయే రైతు ఉద్యమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా రైతు నాయకులు వెలగపూడి ఆజాద్, రైతు సంఘం అధ్యక్షులు కే.శివ నాగేంద్ర, సిపిఎం నాయకులు బాబు, ప్రభుదాసు, భాస్కరరావు, కేవైకే రెడ్డి రైతులు పాల్గొన్నారు.

ఆక్వా రైతులకు మేలు చేయాలి : బండి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: మచిలీపట్నం తీర ప్రాంత ఆక్వా రైతులతో విశేష సంబంధాలు ఉన్న లంకె నారాయణ ప్రసాద్‌కు రాష్ట్రస్థాయిలో ఆక్వా కల్చర్ అథారిటీ డైరెక్టర్ పదవి ఇవ్వడం సంతోషకరమని ఉమ్మడి కృష్ణాజిల్లా డిసిఎంఎస్ చైర్మన్ మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం పదవీ ప్రమాణ స్వీకారం చేసిన నారాయణ ప్రసాద్ ను వ్యక్తిగతంగా కలిసి పూలమాలలు దుశ్శాలువాతో ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు, చిన్నాపురం సర్పంచ్ కాగిత గోపాలరావు టిడిపి మండల అధ్యక్షులు కాగిత వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మలబార్ నూతన ఎడిషన్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: విశిష్టమైన సంప్రదాయ డిజైన్లతో ఆయా రాష్ట్రాల వారీగా నవ వధువుల అభిరుచులకు తగ్గట్లుగా రూపొందించిన బ్రైడ్స్ ఆఫ్ ఇండియా 15వ ఎడిషన్‌ను మచిలీపట్నం మలబార్ గోల్డ్ షోరూం యాజమాన్యం ఆవిష్కరించారు. మంగళవారం సాయంత్రం మచిలీపట్నం షో రూమ్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పెళ్లి కావలసిన వధువులు మలబార్ ఆభరణాలు ధరించి ప్రదర్శించారు. మార్కెటింగ్ హెడ్ వీర కష్ణ, మేనేజర్ నటేష్ సిబ్బంది మలబార్ నగల విశిష్టతను ఖాతాదారులకు వివరించారు. ఈ ప్రత్యేక ఎడిషన్లో ఎంపిక చేసిన నగలపై 30 శాతం వరకు తగ్గింపు ఉంటుందన్నారు. మలబార్లో ఖరీదు చేసిన నగలకు జీవితకాల ఉచిత సర్వీసు అందిస్తామన్నారు.

బీమా రంగంలో విదేశీ పెట్టుబడులు సరికాదు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితిని 100 శాతానికి పెంచాలని కేంద్ర కేబినెట్ ఆమోదించడం అర్థరహితమని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం మచిలీపట్నం డివిజన్ అధ్యక్షులు డి.వాసు, ప్రధాన కార్యదర్శి జి. కిషోర్ కుమార్ తప్పుపట్టారు. మంగళ వారం మచిలీపట్నం ఎల్ఐసి డివిజన్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ 1999లో ఐ ఆర్ డి ఎ చట్టం అమల్లోకి వచ్చాక ఇన్సూరెన్స్ రంగంలో ప్రైవేట్ కంపెనీలు విదేశీ భాగస్వామ్యంతో నడుస్తున్నాయని, వీటికి ఎప్పుడూ మూలధనం సమస్య కాలేదని అన్నారు. విదేశీ పెట్టుబడులకు 74 శాతం వరకు అవకాశం ఉన్నా, అది ఇప్పటికీ 32 శాతం మించలేదని అన్నారు. భారతీయ భాగస్వామ్యం అవసరం లేకుండా చేసేందుకే, పూర్తి విదేశీ కంపెనీలను అనుమతించేందుకే వంద శాతం ఎఫ్‌డిఐ అనుమతి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. విదేశీ కంపెనీలు ప్రైవేట్ కంపెనీలను బలవంతంగా కొనుగోలు చేస్తాయన్నారు. విదేశీయుల దష్టి లాభాల మీదే ఉంటుందని, పాలసీదారుల భద్రత, బీమా రంగం అభివద్ధి పట్ల బాధ్యత ఉండదన్నారు. పేద వర్గాలకు బీమా అందదని, విదేశీ డబ్బు దేశీయ పొదుపుకు ప్రత్యామ్నాయం కాదన్నారు. పొదుపు మొత్తాలు విదేశాలకు తరలడం అనేది ఆర్థిక, సామాజిక దృష్టితో సరికాదన్నారు. కేంద్రం కార్పొరేట్ అనుకూల ధోరణి పక్కన పెట్టి, సామాన్యులకు ప్రయోజనకరమైన విధానాలు ఆలోచించాలని డిమాండ్ చేశారు.

బాల్య వివాహాల నిర్మూలనపై కొవ్వొత్తుల ర్యాలీ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ మన లక్ష్యం అని ఐసిడిఎస్ కృష్ణాజిల్లా పీడీ ఎం.ఎన్.రాణి పేర్కొన్నారు. మంగళవారం మచిలీపట్నంలోని స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద బాల్య వివాహ నిర్మూలనపై క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహ నిర్మూలనపై వంద రోజుల జాతీయ ప్రచార కార్యక్రమం లో భాగంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పట్టణాలలోనే కాకుండా గ్రామాలలో బాల్య వివాహాలు వల్ల జరిగే నష్టాలను వివరించడంకోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధించిన అధికారులకు సూచించారు. ముఖ్యంగా ఆడపిల్లను చదువు కునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. ఈ ర్యాలీలో మచిలీపట్నం సిడిపిఓ కే గ్లోరీ, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కిశోర్ పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు:** బాల్య వివాహాలు బాలల భవిష్యత్తును, విద్యను దెబ్బతిస్తాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎ.డి నసీ రున్నిస అన్నారు. బాల్య వివాహ ముక్త



100 రోజుల కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన గుడ్లవల్లేరు అంగన్వాడి కేంద్రం 3 లో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల బాల బాలికల భవిష్యత్తును, ఆరోగ్యాన్ని, విద్యను దెబ్బతిస్తుందని అన్నారు. చట్టరీత్యా వాటిని నిషేధించడం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త భవాని తదితరులు పాల్గొన్నారు.

లిఫ్టు ఇరిగేషన్ పనులు పరిశీలన

ప్రజాశక్తి-చల్లపల్లి, అవనిగడ్డ: అవనిగడ్డ నియోజకవర్గంలో పలు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ పైడిపాముల కృష్ణకుమారి మంగళవారం అధికారులతో కలిసి అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని అవనిగడ్డ, కోడూరు, చల్లపల్లి మండలాల్లో ఆమె



పర్యటించారు. కోడూరు మండలం ఉల్లిపాలెం, అవనిగడ్డ మండలం బందలాయిచెరువు, దక్షిణ చిరువోలులంక, పులిగడ్డ, మరియు చల్లపల్లి మండలం పచ్చార్లంకలోని లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను తనిఖీ చేశారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల స్థితిగతులను చూసి మరమ్మత్తులు అవసరమైన వాటిని పరిశీలించి, నిర్వహణా కమిటీ ప్రతినిధులతో చర్చించారు. ఐదేళ్ల కాలానికి ఈ పథకాలను సమర్ధవంతంగా నిర్వహించేలా ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారని కృష్ణకుమారి తెలిపారు. అవనిగడ్డ శాసనసభ్యులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ ఆదేశాలతో ఇప్పటికే మరమ్మత్తుల వివరాలను ప్రతిపాదనలుగా పంపినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ ఈఈ చెన్నారెడ్డి, వర్క్ ఇన్ స్పెక్టర్ అన్వర్, ఇరిగేషన్ ఏఈలు డి.విజయ్ కుమార్, పి.రవితేజ, విఎస్వి రామ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ అదాలత్‌కు ఏడు ఫిర్యాదులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: విద్యుత్ వినియోగదారుల అదాలత్‌తో వినియోగదారులకు తమ సమస్యల పరిష్కారం చేసుకునేందుకు మేలు చేకూరుతుందని సిజిఆర్‌ఎఫ్ చైర్మన్ విక్టర్ ఇమ్మాన్యుయేల్ ఫార్మర్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి అన్నారు. మంగళవారం విక్టర్ ఇమ్మానుయేల్ అధ్యక్షతన కన్స్యూమర్ గ్రీవెన్స్ ఫోరం(సి.జి.ఆర్.ఎఫ్) విజయవాడ వారి ఆధ్వర్యంలో విద్యుత్ జరిగిన ఈ కార్యక్రమానికి వినియోగదారుల నుంచి ఏడు ఫిర్యాదులు మాత్రమే వచ్చాయి. విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారంతో పాటు అవగాహన సదస్సును నిర్వహించటంతో మరింత మేలు చేకూరిందని విక్టర్ ఇమ్మానుయేల్ పేర్కొన్నారు. సదస్సులో ఈఈ శ్రీనివాసరరావు మాట్లాడుతూ డివిజన్‌లోని విద్యుత్ వినియోగదారులు తమ ఫిర్యాదులను రాత పూర్వకంగా సర్వీస్ కనెక్షన్ నెంబర్, పూర్తి అడ్రస్, సెల్ నెంబర్‌తో అర్జీ ఇచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయాలు హెచ్చుతగ్గులు, మీటర్ సమస్యలు, బిల్లుల సమస్యలు, విద్యుత్ సరఫరాకు సంబంధించిన ఇతర అన్ని సమస్యలు పరిష్కరించటం జరుగుతుందని సూచించారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.బి.శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో



సాంకేతిక సభ్యుడు డి.కృష్ణనాయక్, ఆర్థిక సభ్యుడు కె.కృష్ణ, పర్యవేక్షణ అధికారి వి.వి.చిరంజీవి, గుడివాడ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.బి.శ్రీనివాసరావు, గుడివాడ రూరల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.కిరణ్‌బాబు పాల్గొన్నారు.

అలరించిన సినీ సంగీత విభావరి



విజయవాడ : "కొర్ల మ్యూజికల్ ఈవెంట్స్" ఆధ్వర్యంలో మంగళవారం గాంధీనగర్ ఆశీష్ స్టూడియోస్‌లో సినీ సంగీత విభావరి జరిగింది. ప్రముఖ గాయకుడు కొర్ల వీరశేఖర ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏ సత్య స్వాతి, మల్లాది స్వాతి, సుకన్య, సూర్య తదితర ఔత్సాహిక గాయనీ గాయకులు వివిధ సినిమాల పాటలు పాడి ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు. సౌండ్స్ అండ్ ట్రాక్స్: సూర్య.

ఆకట్టుకున్న హిందీ, తెలుగు పాటలు



విజయవాడ : గాయక స్నేహితులు దుర్గ, సువర్ణలక్ష్మి, కష్ణకుమారిల సంస్థ "స్నేహ గీతిక" ఆధ్వర్యంలో సీజన్ 2 సంగీత విభావరి మంగళవారం రాత్రి గాంధీనగర్ ఆశీష్ స్టూడియోస్‌లో మధురంగా సాగింది. కార్యక్రమంలో ఇంకా వసంత కుమార్ లక్ష్మణ్ నాయక్ బాలాజీ కుమార్ (వ్యాఖ్యత) తదితరులు కూడా హిందీ, తెలుగు పాటలు పాడి ప్రేక్షకుల్ని అలరించారు. సూర్య ట్రాక్స్ సమకూర్చారు.

92,788 టన్నుల ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి-విజయవాడ : గత ఖరీఫ్ 2024-25 సీజన్‌లో నవంబరు వరకు మొత్తం 56,570 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని, అయితే ప్రస్తుత ఖరీఫ్ 2025-26 సీజన్‌లో ఇప్పటివరకు 92,788 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగిందని జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ... మొత్తం 12,944 మంది రైతుల నుండి ఈ ధాన్యాన్ని కొనుగోలు చేసి, రైతులకు రూ. 212.84 కోట్ల నగదు మొత్తాన్ని 24 గంటలలోపే వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ప్రజాశక్తి - విజయవాడ సిటీ : భవానీపురంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సుజనా చౌదరీ అంకురార్పణ చేశారు. 40వ డివిజన్‌లోనీ డాల్ఫిన్ బార్ రోడ్డులో రూ.52.18 లక్షల అంచనాతో సీసీ రోడ్డు, డ్రెయిన్ల నిర్మాణ పనులకు సంబంధించిన శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు అడ్డూరి శ్రీరామ్, అబ్దుల్ ఖాదర్, పైలా సోమినాయుడు, 40వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు పివి చిన్న సుబ్బయ్య, అధికారులు పాల్గొన్నారు..

ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డుకు సరికొత్త శోభ



ప్రజాశక్తి- విజయవాడ సిటీ : ఇంద్రకీలాద్రి పైన కొలువై ఉన్న కనకదుర్గమ్మ దర్శనానికి వచ్చే యాత్రికులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే దిశగా ఆలయ ఈఓ శీనా నాయక్ గత 15 రోజులుగా చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య పనులు సత్ఫలితాలనిస్తున్నాయి. ముఖ్యంగా కొండపైకి వెళ్లే ఘాట్ రోడ్డు ప్రహరీ గోడ (రిటైనింగ్ వాల్) బోర్డర్ ప్రాంతాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు.గత కొంతకాలంగా ఘాట్ రోడ్డు వెంబడి పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో నిండి అస్తవ్యస్తంగా, అనాకర్షణీయంగా ఉన్న బోర్డర్ ప్రాంతంపై ఈఓ ప్రత్యేక దష్టి సారించారు. ఇంజనీరింగ్ విభాగం సమన్వయంతో గత రెండు వారాలుగా నిరంతరాయంగా శ్రమించి, ఆ పిచ్చి మొక్కలను తొలగించి క్లీన్ చేయించారు. కేవలం శుభ్రం చేయడమే కాకుండా, ఇప్పుడు ఆ బోర్డర్ ప్రాంతానికి ఆకర్షణీయమైన రంగులు వేయించి, పర్యాటకులు భక్తులు దూరంగా ఉన్నప్పుడు కూడా ఘాట్ రోడ్డు మార్గం స్పష్టంగా, అందంగా కనిపించేలా తీర్చిదిద్దారు.

మ్యాప్‌ల తయారీకి జియోడెటిక్ అసెట్ రిజిస్టర్ దోహదం : కలెక్టర్



ప్రజాశక్తి-విజయవాడ : కచ్చితమైన పటాల (మ్యాపుల) తయారీకి, సర్వేకు జియోడెటిక్ అసెట్ రిజిస్టర్ ఎంతగానో దోహదపడుతుందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. స్థానిక కలెక్టరేట్లో జియోడెటిక్ అసెట్ రిజిస్టర్, రాష్ట్ర జియోడెటిక్ అసెట్ మ్యాప్ లను సర్వే ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల డైరెక్టర్ బీసీ పరిడాతో కలసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ.... జియోడెటిక్ అసెట్ రిజిస్టర్ లో గ్రేట్ ట్రిగ్నోమెట్రికల్ సర్వే స్టేషన్స్ (జి టి ఎస్), గ్రౌండ్ కంట్రోల్ పాయింట్స్ (జి సి పి), స్టాండర్డ్ బెంచ్ మార్క్స్ (ఎస్ బి ఎం), గ్రావిటీ రిఫరెన్స్ స్టేషన్స్, మ్యాగ్నెటిక్ రిపీట్ స్టేషన్స్, టైడల్ అబ్జర్వేటరీస్ వంటి ఆరు అసెట్స్ ఉన్నాయని చెప్పారు. వీటి ద్వారా సర్వే, మ్యాపుల రూపకల్పన మెరుగ్గా చేయవచ్చని చెప్పారు.స్టాండర్డ్ బెంచ్ మార్కుల సహాయంతో అత్యంత కచ్చితత్వంతో (పొజిషన్) స్థానాన్ని చెప్పవచ్చని అన్నారు. సర్వేకు, మ్యాపుల రూపకల్పనకు, మౌలిక సదుపాయాల అభివద్ధికి, శాస్త్ర పరిశోధనకు ఈ బెంచ్ మార్కులు దోహదం చేస్తాయని, విపత్తు నిర్వహణలో వీటి పాత్ర కీలకమని అన్నారు.రాష్ట్ర జియోడెటిక్ అసెట్ మ్యాప్ లో రాష్ట్రంలోని జియోడెటిక్ అసెట్ ల సమాచారం ఉందన్నారు. సర్వే, మ్యాపుల రూపకల్పన విషయంలో సర్వే ఆఫ్ ఇండియాకు జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు.సర్వే ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల డైరెక్టర్ బీసీ పరిడా మాట్లాడుతూ.... రాష్ట్రంలో స్వామిత్వ, నక్ష, అమత్, ఏపీ రీ సర్వే వంటి కీలకమైన ప్రాజెక్టులలో సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. సర్వే ఆఫ్ ఇండియా మొదటిసారిగా తెలుగులో రూపొందించిన రాష్ట్ర పటాన్ని (మ్యాప్ ను)ఈ సందర్భంగా కలెక్టర్ కు అందజేశారు.

20 నుంచి డోర్ డెలివరీ మాసోత్సవాలు

ప్రజాశక్తి-విజయవాడ

ఎపిఎస్‌ఆర్‌టిసి డోర్ డెలివరీ మాసోత్సవాలు ఈ నెల 20 నుంచి వచ్చే నెల 19వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు... ఈ సదవకాశాన్ని వినియోగ దారులు సద్వినియోగం చేసుకోవాలని ఎన్‌టిఆర్ జిల్లా ప్రజా రవాణా అధికారి యం.వై దానం కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ...ఈ నెల 20 నుంచి నెల రోజుల పాటు జరిగే డోర్ డెలివరీ మాసోత్సవాలు జరుగుతున్నాయని, ఈ కార్యక్రమం ద్వారా వినియోగదారులకు మరింత చేరువు అవ్వడానికి పార్శిళ్ల డోర్ డెలివరీ కార్యక్రమాన్ని ప్రధానమైన 84 పట్టణాల్లో ప్రతి పట్టణం పరిధిలో పది కిలో మీటర్ల పరిధి వరకు చేపట్టడం జరుగుతుందని అన్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని వినిగియోగించుకోవాలని కోరారు.



డాక్టర్ సశ్రీ పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : పీబీ సిద్ధార్థ కళాశాల తెలుగు శాఖాధిపతి డాక్టర్ సశ్రీ రాసిన నాగళ్ళ గురుప్రసాదరావు జీవితం, సాహిత్యం స్మారక సంచికను సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, సహాయ కార్యదర్శి నిమ్మగడ్డ లలితప్రసాద్, ప్రేమ్ ఎరా మెడికల్ టెక్నాలజీస్ ఉపాధ్యక్షులు పల్లూరి వెంకట సురేశ్, ప్రిన్సిపల్స్ డాక్టర్ మేకా రమేశ్, సిహెచ్ వెంకటేశ్వర్లు వెబినార్ హాలులో మంగళవారం ఆవిష్కరించారు.

ఈ వేస్ట్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి : ధ్యానచంద్ర

ప్రజాశక్తి-విజయవాడ : నగరపాలక సంస్థ పరిధిలో ఈ -వేస్ట్ సేకరణ కేంద్రాలను ప్రతి వార్డులో ఏర్పాటు చేయాలని విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం ప్రధాన కార్యాలయంలోని తమ చాంబర్లో శాఖాధిపతిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగరంలో ప్రస్తుతం ఉన్న ఈ- వేస్ట్ కేంద్రాల స్థితిగతులను సమీక్షించారు, ఈ -వేస్ట్ సేకరణ కేంద్రాలు ప్రతి వార్డులో ఏర్పాటు చేయాలని, ప్రజలకు వాటిపై విస్తతమైన అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ ఈ-వేస్ట్ కేంద్రాలకు వచ్చి తమ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను అందించేలా అవగాహన కార్యక్రమాలు ప్రత్యేక డ్రైవ్ ద్వారా చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ బాబు శ్రీనివాసన్, డాక్టర్ గోపాల నాయక్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.



ఘనంగా ఇంధన వారోత్సవాలు



ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: డాక్టర్ నార్ల తాతారావు తాప విద్యుత్ కేంద్రం జాతీయ ఇంధన వారోత్సవాలు సందర్భంగా కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్లస్ నందు ఇంధన వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యవేక్షక ఇంజినీర్ ఇసి వెంకటరావు మాట్లాడుతూ డిసెంబర్ 14 నుండి 20 వరకు నిర్వహించే జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యుత్ పొదుపుతో ఇంధనం ఆదా అవుతుందని, ఇంధన పరిరక్షణ కొరకు ఎల్ఈడి బల్బ్‌లు వాడాలని, ఎక్కువ స్టార్‌లు ఉన్న గృహోపకరణాలు వాడొద్దని విద్యార్థులకు తెలిపారు. అనంతరం క్విజ్, వ్యాసరచన పోటీలు, ఇంధన పొదుపు పై చిత్ర లేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు సర్టిఫికెట్స్ మెమెంటో, మెడల్స్ లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎనర్జీ మేనేజర్ బి. హరి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. కె. సురేష్ బాబు, కొండపల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు యమ్ సుహాసిని, యస్.యం.సి చైర్పర్సన్ షేక్ బాజ్బీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కరాటేలో షైనీ సెవెన్ స్కూల్ విద్యార్థులకు పతకాలు



ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నంలోని షైనీ సెవెన్ స్కూల్ విద్యార్థులు అంతర్ జిల్లాల స్థాయి కరాటే పోటీలలో పాల్గొని బంగారు పతకాలు సాధించి రికార్డు సష్టించారని షైనీ సెవెన్ స్కూల్ ప్రిన్సిపల్ ఎస్.జయగీత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిలకలూరిపేటలోని కృష్ణ మహల్ సెంటర్, సింగ్ ఫంక్షన్ హాల్ లో న్యూ షాలిన్ కుంగ్ ఫూ అకాడమి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మెమోరియల్ తరపున నిర్వహించిన కుంగ్ ఫూ ఛాంపియన్షిప్ పోటీలలో స్థానిక ఇబ్రహింపట్నం షైనీ సెవెన్ స్కూల్ విద్యార్థులు కరాటే, కుంగ్ ఫూలో అత్యంత ప్రతిభను కనపరిచారని తెలిపారు. జూనియర్ కటాస్ బాలికల విభాగంలో ఎస్.దయాని, ఆర్. మీరా మాధురి, ఎస్.కె జాహెద, టి.సిరి, జె.అభిరామి, సిహెచ్. స్వాతి శ్రీరమణి లు, జూనియర్ కటాస్ బాలుర విభాగంలో ఎస్. దేవ్ ఆర్యన్, ఎం.శర్వానంద్, టి.జోష్ రాజ్, సిహెచ్.యశ్వంత్, పి.సాయితేజ ప్రథమ స్థానంలో నిలిచి, బంగారు పతకాలను సాధించారని తెలిపారు. దీంతో పాటు ఓవర్ ఆల్ గ్రాండ్ ఛాంపియన్షిప్‌ను కూడా కైవసం చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా షైనీ సెవెన్ స్కూల్ ప్రిన్సిపల్ ఎస్. జయగీత, కరస్పాండెంట్ ఎస్. ప్రదీప్, కోచ్, మాస్టర్ దండి నరసింహా రావు (బ్లాక్ బెల్ట్ 8వ డాన్), చిన్నారులను అభినందించారు.

క్రిప్టో కరెన్సీలో మహిళలకు భాగస్వామ్యం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : క్రిప్టో కరెన్సీలో మహిళల భాగస్వామ్యం గణనీయమైన సంఖ్యలో పెరుగుతుందని కాయిన్ స్విచ్ ప్రతినిధి ఆశిష్ సింఘాల్ తెలిపారు. ఈ మేరకు దేశంలోని ఆర్థిక రంగానికి చెందిన మార్పులు, లాభనష్టాలు, పెట్టుబడులు తదితర అంశాలపై కాయిన్ స్విచ్ వార్షిక నివేదిక విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉన్న వినియోగదారులకు అత్యుత్తమ సేవలు అందిస్తున్న కాయిన్ స్విచ్ తాజాగా తన వార్షిక నివేదిక 2025 ఎడిషన్‌ను ప్రకటించిందన్నారు. 2.5 కోట్లకు పైగా వినియోగదారుల నుండి వచ్చిన అభిప్రాయాలను, వారిచ్చిన విలువైన సలహాల ఆధారంగా నివేదిక ఒక ముఖ్యమైన ధోరణిని హైలైట్ చేస్తుందన్నారు. రాష్ట్రంలో మహిళలు, పురుషుల ధోరణిలో స్పష్టమైన వైవిధ్యం కన్పిస్తుందని, మహిళా పెట్టుబడిదారులు రాష్ట్రంలో ఒక అద్భుతమైన శక్తిగా ఉద్భవించారని చెప్పారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చర్యలు

ప్రజాశక్తి-కంచికచర్ల



కంచికచర్ల మండలం కీసర టోల్గేట్ వద్ద మంగళవారం సాయంత్రం స్థానిక ఎస్ఐ విశ్వనాథ్ వాహనాలు తనిఖీ చేపట్టారు. హెల్మెట్ లేకుండా నడుపుతున్న ద్విచక్ర వాహనదారులకు పెనాల్టీ విధించారు. లైసెన్సు, వాహన రికార్డులను పరిశీలించారు. మైనర్ బాలురు ద్విచక్ర వాహనాలు నడిపితే పెనాల్టీలు విధించటంతో పాటు, పిల్లల తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు పై ప్రయాణించేటప్పుడు ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని వాహనదారులకు అవగాహనా కల్పించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది పాల్గొన్నారు.